# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 260 | సోమవారం 8 ఏప్రిల్ 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



# కాంగ్రెస్ క్లీన్ స్వీప్

- బీఆర్ఎస్‌లో తగ్గిన జోష్..
- ఈ జిల్లాలో పంతం నెగ్గిన మంత్రి..
- కాంగ్రెస్‌లో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే
- బిఆర్ఎస్ ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.
- తెల్లం వెంకట్రావ్ కొద్దిరోజులుగా కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉన్న విషయం తెలిసిందే.
- ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్



**హైదరాబాద్/ఖమ్మం**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. బిఆర్ఎస్ ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గత ఎన్నికల్లో 10 కి కాంగ్రెస్ 8, సీపీఐ 1, బి ఆర్ ఎస్ 1 గెలుచుకున్నాయి. గత కొద్దిరోజులుగా కాంగ్రెస్‌కి దగ్గరగా ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్ గూటికి చేయడంతో ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ?కి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఎన్నికల ముందు ఒక్క బిఆర్ఎస్ లీడర్‌ను అసెంబ్లీ గేట్ తాకనీయనని మంత్రి పొంగులేటి చేసిన శపథం నేర వేరింది. ఓటమి తర్వాత ముఖ్య నేతలు బయటకు రావడం లేదు. జిల్లాలో అసలు బిఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి -మిగతా3లో




# రాజకీయ నాయకులవైపు ఫోన్ ట్యాపింగ్

- ఎమ్మెల్సీ చుట్టూ బిగుస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు!
- ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి సంచలన నిజాలు..
- ఫోన్ ట్యాపింగ్‌కు అవసరమైన పరికరం దిగుమతికి నిధులు సమకూర్చిన ఎమ్మెల్సీ!
- విచారణలో వెల్లడించిన భుజంగరావు, తిరుపతన్న
- నేడో, రేపు ఎమ్మెల్సీకి నోటీసులు

**హైదరాబాద్**

తెలంగాణలో సంచలనమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో కొత్త విషయం బయటపడుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు పోలీసుల చుట్టూ తిరిగిన ఈ కేసు తాజాగా రాజకీయ నాయకులవైపు మళ్లింది. ఈ కేసులో త్వరలోనే ఓ ఎమ్మెల్సీకి నోటీసులు ఇచ్చేందుకు దర్యాప్తు అధికారులు రెడీ అవుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న విచారణలో హైదరాబాద్‌కు చెందిన ఓ ఎమ్మెల్సీ పేరు వెల్లడించినట్టు సమాచారం. తాజాగా ఈ కేసులో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. నల్గొండ జిల్లా కేంద్రంగా -మిగతా3లో

# బ్యాండ్ ఎయిడ్‌తో క్యాన్సర్.. అధ్యయనంలో షాకింగ్ విషయాలు

- బ్యాండేజీల్లో పీఎఫ్ఏఎస్ రసాయనం
- గాయాలపై అతికించినప్పుడు ఇది నెమ్మదిగా శరీరంలోకి చేరిక
- కరగకుండా ఏళ్లపాటు అలానే
- రోగ నిరోధక శక్తిని దెబ్బతీయడం, టీకాల ఫలితాలను తగ్గించడంతో మరెన్నో సమస్యలక కారణమవుతున్న పీఎఫ్ఏఎస్ రసాయనం



# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తాం
- రైతులను మోసం చేసి మొసలి కన్నీరు కారుస్తున్న కేసీఆర్..
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- "ఎన్నికల కోడ్ రావడంతో రాష్ట్రంలో కొత్త పనులు చేయలేకపోతున్నాం.
- ఎన్నికలైన తర్వాత నేత, గాండ్ల సామాజిక వర్గాల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం
- సంచార జాతుల కోసం కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నాం.



**మంచిర్యాల**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గడిచిన 9 ఏళ్లలో రైతులను మోసం చేసి.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. మంచిర్యాలలో పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ కృష్ణతో కలిసి ప్రచారంలో శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఎన్నికల కోడ్ రావడంతో రాష్ట్రంలో కొత్త పనులు చేయలేకపోతున్నాం. ఎన్నికలైన -మిగతా3లో



# సోరెన్ కేసులో మరో ట్విస్ట్ సాక్ష్యాలుగా టీవీ, ఫ్రిడ్జ్

- ఈడీ దర్యాప్తులో టీవీ, రిఫ్రిజిరేటర్‌లు సాక్ష్యాలుగా నిలవనున్నట్లు సమాచారం
- ఈడీ చేస్తున్న ఆరోపణలను సమర్థించేందుకు కీలకమైన సాక్ష్యాలలో రిఫ్రిజిరేటర్, టీవీ ఇన్‌వాయిస్‌లను స్వీకరణ
- రాంచీకి చెందిన ఇద్దరు డీలర్ల నుండి ఈ రశీదులను పొందిన ఈడీ
- సంతోష్.. సోరెన్ కొనుగోలు చేసిన 8.86 ఎకరాల భూవ్యవహారాలను 14 నుంచి 16 ఏళ్ల నుంచి చూసుకుంటున్నట్లు ఈడీ గుర్తింపు

# అభ్యర్థుల ఎంపికపై కసరత్తు



- ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక చర్చలు
- కంటోన్మెంట్ ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికే సీటు ఖరారు?
- వరంగల్ ఎంపీ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై వారితో ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం
- వరంగల్ నుంచి లోక్‌సభ అభ్యర్థి ఎంపిక కోసం కేసీఆర్ అండ్ కో తీవ్ర కసరత్తు

**మెదక్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. ఆదివారం పార్టీ ముఖ్యనేతలతో ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో భేటీ అయ్యారు. వరంగల్ ఎంపీ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై వారితో ఈ సందర్భంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు స్థానాల నుంచి బరిలో దిగే అభ్యర్థులను ఎంపిక చేసి వారి పేర్లు.. ఒకటి రెండు రోజుల్లో ప్రకటించనున్నారని సమాచారం. ఈ భేటీకి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు. అయితే ఇటీవల వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం -మిగతా3లో

# ఉపశమనం..

- తెలంగాణకు నాలుగు రోజుల వర్ష సూచన!
- వాతావరణశాఖ గుడ్‌న్యూస్.. ఈ జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు..!
- పలు జిల్లాలో వడగాలులు, పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం
- కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వచ్చే అవకాశం



**హైదరాబాద్**

తెలంగాణలో ఎండలు దంచికోడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 41 నుంచి 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ఈరోజు(ఆదివారం) రేపు(సోమవారం) రెండు రోజుల పాటు రాష్టానికి తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పుల హెచ్చరికలను ఐఎండీ జారీచేసింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ప్రజలు బయటకు రావద్దని ఐఎండీ హెచ్చరించింది. ఇక.. వడగాల్పుల తీవ్రత అధికంగా ఉండటంతో ఈరోజు పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణలో రాగల మూడురోజుల పాటు పలు జిల్లాలో వడగాలులు, పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని -మిగతా3లో

# జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా?



- ఖర్గే వ్యాఖ్యలపై మోదీ కౌంటర్
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి పదవి అంటే చిన్న పదవేమీ కాదు
- రాజస్థాన్ వచ్చి 370వ అధికరణను ప్రస్తావించాల్సిన అవసరం ఏముంది
- కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా వినాలని, బీహార్‌కు చెందిన ఎందరో యువకులు, సాహసికులు తమ మాతృభూమి కోసం, జమ్మూకశ్మీర్‌ను రక్షించేందుకు ప్రాణాలు పోగొట్టుకుని అమరులయ్యారు

# ఆరు నెలల మారణహోమం.. వేల మరణాలు..

ఇజ్రాయెల్‌–హమాస్ యుద్ధానికి ఈరోజుతో ఆరు నెలల కాలం పూర్తైంది. గతేడాది అక్టోబర్ 7వ తేదీన ఒక్కసారిగా ఇజ్రాయెల్‌పైకి వేలాది రాకెట్లు దూసుకొచ్చిన ఘటన ఒక్కసారిగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడికి ఇజ్రాయెల్ ప్రతీ దాడులు చేస్తూ.. హమాస్ నిర్మూలనే లక్ష్యంగా గాజాపై యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ఈ యుద్ధం కారణంగా గాజాలో దాదాపు 33వేల మంది ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంతో పాలస్తీనీయుల వెతలు.. యావత్ ప్రపంచాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయి. గాజా ప్రజలు ప్రాణాలు అర చేతిలో పట్టుకుని కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో నెతన్యాహుకు వ్యతిరేకంగా వేల సంఖ్యలో ఇజ్రాయెల్ ప్రజలు నిరసనలకు పిలుపునిచ్చారు. నెతన్యాహు తీరును తీవ్రంగా ఖండిస్తూ ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఇజ్రాయెల్‌– హమాస్ యుద్ధానికి నేటితో ఆరు నెలలు పూర్తయింది. 'ఆపరేషన్ అల్‌–అక్సా స్ట్రామ్' పేరిట గతేడాది అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున మెరుపుదాడికి పాల్పడిన హమాస్ మిలిటెంట్లు.. దాదాపు 1200 మందిని బలిగొన్నారు. 250 మందికిపైగా బందీలుగా చేసుకుని, గాజాకు తీసుకెళ్లారు. ఈ పరిణామంతో ఉలిక్కిపడిన ఇజ్రాయెల్.. ప్రతి దాడులను మొదలుపెట్టింది. హమాస్ అంతంతోపాటు బందీల విడుదలే లక్ష్యంగా దాడులను ప్రారంభించింది. ఇజ్రాయెల్ ప్రతి దాడుల కారణంగా ఇప్పటివరకు 109 మంది బందీలు సురక్షితంగా విడుదలయ్యారు. ముగ్గురిని సైన్యం నేరుగా కాపాడింది. 36 మంది వరకు బందీలు చనిపోయి ఉండొచ్చని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఆ దేశ వైమానిక దాడుల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారని హమాస్ చెబుతోంది. తమవారిని విడిపించాల్సిందిగా ప్రధాని నెతన్యాహుపై బాధితుల కుటుంబీకులు, పౌరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు.. దాదాపు 500 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హమాస్ సొరంగాల్లో చాలావరకు ధ్వంసం చేశామని, 13 వేల మంది ఉగ్రవాదులను హతమార్చామని ఇజ్రాయెల్ చెబుతోంది.




**గాజాలో విపత్కర పరిస్థితులు..**

ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ దాడుల కారనంగా గాజాలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. సామాన్య పౌరులకు కూడా రక్షణ లేకుండా పోయింది. విపత్కర పరిస్థితుల్లో ఇప్పటివరకు 33 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. మృతుల్లో 70 శాతం మంది మహిళలు, చిన్నారులేనని పేర్కొంది. ఐరాస వివరాల ప్రకారం.. దాదాపు 17 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. స్థానికంగా 56 శాతానికిపైగా భవనాలు ధ్వంసమయ్యాయి. యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, ఔషధాలు, మంచినీరు, నిత్యావసర సామగ్రి కొరతతో పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పరిస్థితులు మరింత దిగజారాయి. ప్రతిఒక్కరూ ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఉత్తర ప్రాంతంలో 2 లక్షల మంది విపత్కర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు ఐరాస ఆహార సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది.

**అమెరికా అసంతృప్తి..**

గాజాపై దాడులను ఇజ్రాయెల్ వెంటనే ఆపాలని అనేక దేశాలు కోరుతున్నాయి. గాజాలో కాల్పుల విరమణ పాటించాలని ఐరాస భద్రత మండలి, మానవహక్కుల మండలిలు తీర్మానం రూపంలో గొంతెత్తాయి. నవంబరులో ఓసారి కాల్పుల విరమణ సాధ్యమైనప్పటికీ.. మరోసారి ఈ అంశం చర్చల దశలోనే నిలిచిపోయింది. మరోవైపు, హమాస్‌ను అంతం చేసేవరకు యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేస్తున్నారు. ద్విదేశ పరిష్కారాన్ని వ్యతిరేకిస్తోన్న ఆయన తీరుపై మిత్రదేశం అమెరికా సైతం పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇటీవల కాల్పుల విరమణ విషయంలో జో బైడెన్.. నెతన్యాహును హెచ్చరించారు కూడా. పౌరుల రక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

**నేడు మరో రౌండ్ చర్చలు..**

కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం ఆదివారం జరగనున్న మరో రౌండ్ చర్చలకు హమాస్ బృందం కైరో వెళ్తోంది. గతేడాది అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు.. దక్షిణ ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మందిని హత్య చేసి 250 మందిని బందీలుగా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఇందులో 109 మంది విడుదలయ్యారు. మిగిలిన వారిని విడిపించేందుకు చర్చలు జరుగుతున్నాయి. హమాస్ చెరలోనే 36 మంది వరకు బందీలు ప్రాణాలు కోల్పోయారు. ఇక, ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ చెందిన కమాండర్లు, కీలక నేతలు కూడా చనిపోయిన విషయం తెలిసిందే.

# సోరెన్ కేసులో మరో ట్విస్ట్..
# సాక్ష్యాలుగా టీవీ, ఫ్రిడ్జ్

**రాంచీ :** జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ మనీ ల్యాండరింగ్ కేసులో టీవీ, రిఫ్రిజిరేటర్‌లు కీలకం కానున్నట్లు తెలుస్తోంది. రూ.31 కోట్ల కంటే ఎక్కువ విలువైన 8.86 ఎకరాల భూమిని అక్రమంగా సంపాదించారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన వాదనను సమర్థించేందుకు కీలకమైన సాక్ష్యాలలో రిఫ్రిజిరేటర్, స్మార్ట్ టీవీ ఇన్‌వాయిస్‌లను స్వీకరించింది. ఈడీ రాంచీకి చెందిన ఇద్దరు డీలర్ల నుండి ఈ రశీదులను పొందింది. సోరెన్‌తో పాటు మరో నలుగురిపై దాఖలు చేసిన ఛార్జ్ షీట్‌లో వాటిని జత చేసింది.



**సంతోష్ ముండా పేరుమీద**

ఈడీ వర్గాల సమాచారం మేరకు..హేమంత్ సోరెన్ ఈడీ సేకరించిన టీవీ, రిఫ్రిజిరేటర్‌లను తన కుటుంబసభ్యుడు సంతోష్ ముండా పేరుమీద తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ సంతోష్ ముండానే సోరెన్ కొనుగోలు చేసిన 8.86 ఎకరాల ల్యాండ్ వ్యవహారాలను గత 14 నుంచి 16 ఏళ్ల నుంచి చూసుకుంటున్నట్లు ఈడీ గుర్తించింది.

**సోరెన్‌కు ఈడీ సమన్లు.. రంగంలోకి పహాన్**

మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్టైన మాజీ సీఎం హేమంత్ సోరెన్ ఆ 8.86 ఎకరాల ల్యాండ్‌కు తనకు సంబంధం లేదని ఈడీ అధికారులతో వాదించారు. అందుకు కౌంటర్‌గా ఈడీ అధికారులు సంతోష్ ముండా నుంచి స్టేట్మెంట్ తీసుకున్నారు. అంతేకాదు, మనీ ల్యాండరింగ్ కేసులో ఈడీ తొలిసారి గతేడాది ఆగస్టులో హేమంత్ సోరెన్‌కు సమన్లు జారీ చేసింది. ఆ సమన్లు జారీ చేసిన వెంటనే రాజ్‌కుమార్ పహాన్ అనే వ్యక్తి ఆ 8.86 ఎకరాల భూమి తనతోపాటు మరికొందరి ఆధీనంలో ఉందని, ఇతర యజమానుల పేరిట ఉన్న మ్యుటేషన్ రద్దు చేయాలని రాంచీ డిప్యూటీ కమిషనర్‌కు లేఖ రాశారు. తద్వారా తన ఆస్తిని కాపాడుకోవచ్చని ఆ లేఖలో పేర్కొన్నారు.

**ఖండించిన ఈడీ**

రాజ్‌కుమార్ పహాన్ లేఖను ఈడీ ఖండించింది. సోరెన్ తన ఆస్తుల్ని సంరక్షించుకునేందుకు బినామీల పేరిట రాశారని ఆరోపిస్తోంది. సోరెన్ ఆదేశానుసారం సంతోష్ ముండాకు ఆస్తి సంరక్షకుని బాధ్యతను అప్పగించారని ఈడీ చెబుతోంది. కేసులో మరొక నిందితుడు హిలారియాస్ కచాప్ అక్కడ విద్యుత్ మీటర్‌ను అమర్చారని వెల్లడించింది. ఇక సోరెన్ సంతోష్ ముండా పేరుమీద ఫిబ్రవరి 2017లో రిఫ్రిజిరేటర్ కొనుగోలు చేయగా, నవంబర్ 2022లో అతని కుమార్తె పేరు మీద స్మార్ట్ టీవీని రాంచీలో భూమి ఉన్న చిరునామాలో కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు.

**ఆధారాల్ని తారుమారు చేసే ప్రయత్నం**

సంతోష్ ముండాతో పాటు, రాజ్‌కుమార్ పహాన్‌లు హేమంత్ సోరెన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని, తద్వారా ఆస్తి పహాన్ అతని కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నట్లు చూపించి సోరెన్‌ను రక్షించేలా సాక్ష్యాలు తారుమారు చేయడం, అతని ఆస్తులు బయట పడకుండా దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందంటూ ఈడీ చెబుతోంది.

**జ్యుడీషియల్ కస్టడీలో హేమంత్ సోరెన్**

కాగా, సీఎం పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం సోరెన్ రాంచీలోని హెూత్వార్‌లోని బిర్సా ముండా జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. రాజ్‌కుమార్ పహాన్ లేఖను ఈడీ ఖండించింది. సోరెన్ తన ఆస్తుల్ని సంరక్షించుకునేందుకు బినామీల పేరిట రాశారని ఆరోపిస్తోంది. సోరెన్.. సంతోష్ పేరుమీద ఫిబ్రవరి 2017లో రిఫ్రిజిరేటర్ కొనుగోలు చేశారు. 2022 నవంబర్‌లో ఆయన కుమార్తె పేరు మీద స్మార్ట్ టీవీని రాంచీలో భూమి ఉన్న చిరునామాలో కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. సంతోష్‌తో పాటు, రాజ్‌కుమార్ సోరెన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని ఈడీ ఆరోపిస్తోంది. ఇదే కేసులో సోరెన్ ను ఈడీ జనవరి 31న అదుపులోకి తీసుకుంది.

# జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా?

**నవడా:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేయడంపై మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తప్పుపట్టారు. బీహార్‌లోని నవడాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా అని ప్రశ్నించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఒక రాజకీయ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడుతూ, ఇక్కడ ప్రజల వద్ద జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రధాని ప్రస్తావించడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. ఆయన తన ప్రసంగంలో 370వ అధికరణను పొరపాటున 371వ అధికరణగా పేర్కొనడం కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. ఖర్గే చేసిన వ్యాఖ్యలను ప్రధాని బీజేపీ ఎన్నికల ప్రచార సభలో తప్పుపట్టారు. "జమ్మూకశ్మీర్ అంశం ప్రస్తావనకు తగదని ఆయన (ఖర్గే) అనుకుంటారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి పదవి అంటే చిన్న పదవేమీ కాదు. రాజస్థాన్ వచ్చి 370వ అధికరణను ప్రస్తావించాల్సిన అవసరం ఏముందని ఆయన అనడం సిగ్గుచేటైన వ్యవహారం. జమ్మూకశ్మీర్ భారత్‌లో భాగం కాదా?" అని మోదీ నిలదీశారు.



**కాంగ్రెస్ జాగ్రత్తగా వినాలి..**

కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా వినాలని, బీహార్‌కు చెందిన ఎందరో యువకులు, సాహసికులు తమ మాతృభూమి కోసం, జమ్మూకశ్మీర్‌ను రక్షించేందుకు ప్రాణాలు పోగొట్టుకుని అమరులయ్యారని, రాజస్థాన్‌లోనూ ఎంతోమంది ఆత్మబలిదానాలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కొందరు దేశంలోని ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి సంబంధం ఏమిటని అడుగుతున్నారని, ఇది టుక్డే–టిక్డే గ్యాంగ్ భాషకాకపోతే మరేమిటిని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులను క్షమించవచ్చా? అని సభికులను ఉద్దేశించి మోదీ ప్రశ్నించగా, పలువురి "లేదు" అంటూ సమాధానం ఇచ్చారు. నవడాలో బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి సీపీ ఠాకూర్ తనయుడు వివేక్ ఠాకూర్ పోటీ చేస్తున్నారు. ఏప్రిల్ 19న మొదట విడత పోలింగ్‌లో భాగంగా నవడా, గయ, ఔరంగాబాద్, జముయి లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

## లండన్ ఎయిర్‌పోర్టులో ప్రమాదం.. రెండు విమానాల ఢీ..

**లండన్:** అప్పుడప్పుడు అనుకోకుండా జరిగే చిన్న చిన్న పొరపాట్లు పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి. శనివారం లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో వర్జిన్ అట్లాంటిక్ బోయింగ్ 787 విమానం.. బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఎయిర్‌బస్ %గా%350 విమానాన్ని అనుకోకుండా ఢీ కొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బ్రిటన్‌లో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ఒకటైన హీత్రూలో ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన ఒక వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. అయితే ఈ ప్రమాదంలో ప్రయాణీకులకు ఎలాంటి గాయాలు కాలేదని ఏవియేషన్ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే బృందం అప్రమత్తమైంది. ఘటనా స్థలానికి ఫైర్ ఇంజిన్లు కూడా చేరుకున్నాయి. ఇంజినీరింగ్ బృందాలు విమానాలను పర్యవేక్షిస్తున్నాయి. ప్రస్తుతం ఆ వాటిని సర్వీసు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రభావం కస్టమర్ల మీద పడకుండా ఉండటానికి ప్రత్యామ్నాయ విమానం అందించినట్లు బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఒక ప్రకటనలో తెలిపింది.



## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' తప్పనిసరి

**కోలాయత్:** "ఒకే దేశం–ఒకే ఎన్నిక" పేరుతో లోక్‌సభ నుంచి స్థానిక సంస్థల వరకూ ఎన్నికలన్నీ ఒకేసారి జరిపేందుకు కేంద్రం కొద్దికాలంగా కసరత్తు చేస్తోంది. ఆదివారంనాడు లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. దేశ వనరులు, సమయం ఆదా కావాలంటే 'ఒకే దేశం ఒకే ఎన్నిక' తప్పనిసరి అని అన్నారు. ఈ ఆలోచనను కాంగ్రెస్ పార్టీ మాత్రమే వ్యతిరేకిస్తోందని తెలిపారు. రాజస్థాన్‌లోని బికనెర్ జిల్లా కోలాయత్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు" అనివార్యమని, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాయకత్వంలో ఒక కమిటీని కేంద్రం ఏర్పాటు చేసిందని, కమిటీ సైతం తమ నివేదకను రాష్ట్రపతికి సమర్పించిందని తెలిపారు. దేశ ప్రజలంతా దీనిని మద్దతు చెబుతారని తాను నమ్ముతునట్టు చెప్పారు. కేవలం కాంగ్రెస్ పార్టీనే ఈ ఆలోచనను వ్యతిరేకిస్తోందని, ప్రతి విషయాన్ని వ్యతిరేకించడమే ఆ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ఒకే దేశంలో ఒకే ఎన్నికలతో దేశ వనరులు, సమయం కూడా ఆదా అవుతాయని చెప్పారు.



**బీజేపీ వచ్చాకే..**

రాజస్థాన్‌లోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై రాజ్‌నాథ్ విమర్శలు గుప్పిస్తూ, వారి హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండేవి కావని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత భారతదేశ ప్రతిష్ట ప్రపంచదేశాల్లో ఇనుమడించిందని అన్నారు. గతంలో అంతర్జాతీయ వేదికలపై దేశ వాణిని పట్టించుకునే వారే కాదని, ఈరోజు ఎక్కడ మాట్లాడినా భారత్ ఏమి చెబుతోందనని యావత్ ప్రపంచం చెవులు అప్పగించి మరీ ఆసక్తిగా వింటోందని అన్నారు. భారత్‌ను పేద దేశంగా, నిరుద్యోగిత కలిగిన దేశంగా చెప్పుకునే వారని, 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రపంచంలోనే 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదిగిందని, ప్రస్తుతం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని తెలిపారు. 2027 నాటికి భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక సంస్థగా ఎదుగుతుందని ఆర్థిక సంస్థల సర్వేలు, సమీక్షలు విస్పష్టంగా చెబుతున్నాయని అన్నారు. రాజస్థాన్‌లో రెండు విడతలుగా ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18న 12 లోక్‌సభ స్థానాలకు, 19న తక్కిన 13 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. జూన్ 4న దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాల ఫలితాలు వెలువడతాయి.

## మా దేశ ఎన్నికల్లో భారత్ వేలుపెట్టింది.. కెనడా ఆరోపణ

కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారత్, పాక్ జోక్యం చేసుకున్నాయంటూ ఆ దేశ స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. చైనా జోక్యంపై నిజానిజాలు నిగ్గుతేల్చేందుకు ఏర్పాటు చేసిన స్వతంత్ర కమిషన్.. భారత్ పేరును కూడా దర్యాప్తులో చేర్చింది. దీంతో ఇండియా, కెనడాల మధ్య ఇప్పటికే దిగజారిన దౌత్య సంబంధాలు మరింత అధ్వానంగా మారనున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కెనడా చేసిన ఆరోపణలు నిరాధారమంటూ భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది.




**అసలేం జరిగిందంటే..**

కెనడాలో 2021 లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకుందని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసిందని అక్కడి ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీంతో ప్రధాని జస్టిన్ ట్రూడో ఓ విచారణ కమిషన్ ను ఏర్పాటు చేశారు. కెనెడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ (సీఎస్ఐఎస్) ఆధ్వర్యంలో స్వతంత్ర కమిషన్ ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించింది. కెనడా ఎన్నికల్లో చైనా నిజంగానే జోక్యం చేసుకుందా.. ఏమేరకు ప్రభావం చూపించిందనే విషయంపై గత కొంతకాలంగా దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఈ కమిషన్ తన దర్యాప్తులో భారత్, పాకిస్థాన్ పేర్లను కూడా చేర్చడం వివాదాస్పదంగా మారింది. తమ దేశ ఎన్నికల్లో భారత్ పాక్ లు కూడా వేలు పెట్టాయని ఆరోపించింది. చైనా, రష్యాల పేర్లనూ ప్రస్తావిస్తూ.. ఈ విషయంపైనా దర్యాప్తు జరపనున్నట్లు పేర్కొంది. అయితే, ఈ ఆరోపణలను భారత్ సహా ఆయా దేశాలన్నీ తిప్పికొట్టాయి. నిరాధార ఆరోపణలు చేస్తోందంటూ సీఎస్ఐఎస్ పై మండిపడ్డాయి.

**దౌత్య సంబంధాలపై ప్రభావం..**

గతంలో నిజ్జర్ హత్యకు సంబంధించి భారత్, కెనడాల మధ్య వివాదం నెలకొంది. తమ పౌరుడి హత్యలో భారత్ పాత్ర ఉందంటూ ట్రూడో అప్పట్లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై విచారణకు సహకరించాలంటూ భారత్ ను కోరినా స్పందించలేదని, ఆధారాలు సమర్పించినా తమ విజ్ఞప్తిని లెక్కచేయలేదని విమర్శించారు. ఈ ఆరోపణలను కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తోసిపుచ్చారు. కెనడా నుంచి తమకు ఎలాంటి ఆధారాలు కానీ, విజ్ఞప్తులు కానీ అందలేదని తేల్చిచెప్పారు. తగిన ఆధారాలు పంపిస్తే విచారణకు తప్పకుండా సహకరిస్తామని చెప్పారు. ఈ విషయంపై వివాదం ముదిరి ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది.

## బ్యాండ్ ఎయిడ్‌తో క్యాన్సర్.. అధ్యయనంలో షాకింగ్ విషయాలు

శరీరంపై ఏవైనా గాయాలు అయినప్పుడు వెంటనే గుర్తొచ్చేది 'బ్యాండ్ ఎయిడ్'. ఏ చిన్న గాయమైనా వెంటనే దానిని పైన అతికించేస్తారు. అయితే, ఇలా చేయడం ఏమంత మంచిది కాదని, ఇది క్యాన్సర్ కారకమంటూ తాజా అధ్యయనం ఒకటి షాకింగ్ విషయాలు వెల్లడించింది. పీఎఫ్ఏఎస్‌గా పిలిచే పాలీ ఫ్లూరో ఆల్కైల్ సబ్‌స్టాన్సెస్‌ను బ్యాండ్ ఎయిడ్‌లో గుర్తించినట్టు కన్జుమర్ వాచ్‌డాగ్ 'మమవేషన్' పేర్కొంది. వాతావరణంలో కరగని పీఎఫ్ఏఎస్ వంటి రసాయనాలతో ఆరోగ్య సమస్యలు పొంచి ఉన్నట్టు తెలిపింది. ఈ రసాయనాలు కలిగిన బ్యాండేజీలను గాయాలపై అతికించినప్పుడు అవి మెల్లగా శరీరంలో చేరి కరిగిపోకుండా ఏళ్లపాటు అలానే ఉంటాయని తెలిపింది. తద్వారా ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయని వివరించింది.

# అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

-మొదటి పేజీ తరువాయి

కావ్య పేరును కేసీఆర్ ప్రకటించారు. కానీ అంతలోనే కడియం శ్రీహరితోపాటు కావ్య... హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం తాను వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగడం లేదంటూ.. కేసీఆర్‌కు కావ్యా లేఖ రాశారు.

అంతే కాకుండా తెలంగాణ ఎన్నికల ఫలితాల అనంతరం కారు పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలను ఆ లేఖలో కేసీఆర్‌కు కావ్య వివరించారు. ఆ కొద్ది రోజులకే కావ్య కాంగ్రెస్ పార్టీలో ఇలా చేరి.. అలా వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగారు. ఈ నేపథ్యంలో వరంగల్ నుంచి లోక్‌సభ అభ్యర్థి ఎంపిక కోసం కేసీఆర్ అండ్ కో తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా జి నందిత లాస్య గెలుపొందారు.



కానీ ఆమె ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో మరణించారు. దీంతో కంటోన్మెంట్ ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక చేసేందుకు చర్చిస్తున్నారు. ఇక గత ఎన్నికల్లో ఇదే అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గద్దర్ కుమార్తె వెన్నెలకు కేటాయించారు. కానీ ఆమె ఓడిపోయిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని ఆ పార్టీ నేతలతో కేసీఆర్ కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారని సమాచారం.


కాగా, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ టికెట్ ఆశించిన బీఆర్ఎస్ నేతలు పలువురు ఈ ఉప ఎన్నికలోనూ టికెట్ కోసం పార్టీని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వీరందరి అభ్యర్థిత్వంపై చర్చించిన తర్వాత టికెట్ సాయన్న కుటుంబానికే ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించినట్లు చెబుతున్నారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన గణేష్ ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరగా పార్టీ ఆయనను ఇప్పటికే అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# రాజకీయ నాయకులవైపు ఫోన్ ట్యాపింగ్

-మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో తేలింది. నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు అధికారులు. ఈ ఫోన్ ట్యాపింగ్‌తో రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు.. వ్యక్తిగత లబ్ది కోసం మరికొందరు ప్రయత్నించినట్లు నిర్ధారించారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలోనూ ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. అదే అదునుగా ఓ కానిస్టేబుల్ ఫోన్ ట్యాపింగ్‌తో మహిళల వ్యక్తిగత జీవితాలతో ఆడుకున్నట్లు విచారణలో తేలింది. పలువురు మహిళలను కానిస్టేబుల్ బ్లాక్ మెయిల్ చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, అప్పటి జిల్లా పోలీస్ బాస్‌తో సదరు కానిస్టేబుల్‌కు సాన్నిహిత్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ చొరవతోనే ఉన్నతాధికారులను సైతం భయపెట్టాడట.

ఫోన్ ట్యాపింగ్‌తో జిల్లాలో పలు దందాల్లోనూ జోక్యం చేసుకుని కోట్ల రూపాయలు వసూలు చేశాడు కానిస్టేబుల్. రౌడీ షీటర్లతో సెటిల్‌మెంట్స్ చేయించి.. గుర్రంపోడ్ వద్ద ఓ పోలీస్ బాస్ బినామీల పేరిట 9 ఎకరాల తోట విక్రయం




చేయించాడు. నార్కట్‌పల్లి వద్ద గంజాయి కేసులో దొరికిన వారి వ్యక్తిగత జీవితాల్లో ప్రవేశించిన సదరు కానిస్టేబుల్ వారిని వేధింపులకు గురి చేశాడట. వందల మందికి సంబంధించిన ఫోన్ రికార్డ్స్ విని బెదిరింపులకు పాల్పడి.. కోట్లు వసూలు చేసినట్లు తాజా విచారణలో వెల్లడైంది. సుమారు 40 మంది మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఇద్దరు జర్నలిస్టుల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేశాడట. పేకాట దందాల్లో నెల నెలా మామూళ్లు వసూలు చేసేవాడట. ఇటీవలే ఈ కానిస్టేబుల్‌తో పాటు మరొకరిని హైదరాబాద్ టీమ్ అదుపులోకి తీసుకోగా.. విచారణలో ఈ వివరాలన్నీ బయటపడ్డాయని సమాచారం.

ఫోన్ల ట్యాపింగ్‌కు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాన్ని దిగుమతి చేసుకునేందుకు ఆ ఎమ్మెల్సీ నిధులు సమకూర్చినట్టు నిర్ధారించిన పోలీసులు నేడో, రేపో ఆయనకు నోటీసులు ఇవ్వబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆయనను విచారిస్తే మరికొందరి రాజకీయ నాయకుల పేర్లు కూడా బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు మూడోరోజు పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. మరో నాలుగు రోజుల కస్టడీ మిగిలి ఉంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు దర్యాప్తు అధికారులు ప్రయత్నిస్తున్నారు.


## కరీంనగర్ జిల్లాలో విషాదం..
# టిప్పర్ వస్తుందని ఆగినందుకు ముగ్గురు సజీవ సమాధి

**బోనాల పండుగలో మొక్కులు తీర్చుకుని వస్తుండగా ఘటన**

**టిప్పర్‌లోని మట్టి మీదపడి అక్కడికక్కడే మృతి**

**భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన మరో ప్రమాదంలో తల్లి, ఇద్దరు పిల్లలు మృత్యువాత**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని బోరనపల్లిలో విషాదం జరిగింది. గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన బోనాల పండుగలో మొక్కులు చెల్లించుకునేందుకు గ్రామానికి చెందిన అన్నాచెల్లెళ్లు గంట విజయ్ (17), గంట వర్ష (15), వారి బంధువు గంట సింధూజ (18) వెళ్లారు. మొక్కులు చెల్లించుకున్న తర్వాత అర్ధరాత్రి దాటాక నిద్ర వస్తుందని తల్లిదండ్రులతో చెప్పి ఇంటికి పయనమయ్యారు. మార్గమధ్యంలో ఎలబోతారం నుంచి ఎదురుగా మట్టి టిప్పర్ వస్తుండడంతో మూలమలుపు వద్ద బైక్ ఆపి నిల్చున్నారు. వేగంగా వస్తున్న టిప్పర్ డ్రైవర్ వారిని చూసి సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి టిప్పర్ బోల్తాపడింది. అందులోని మట్టి వారిమీద పడడంతో పిల్లలు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సాయంతో మృతదేహాలను వెలికితీసి హుజూరాబాద్



ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విజయ్ ఇంటర్ చదువుతుండగా, వర్ష పది, సింధూజా డిగ్రీ చదువుతున్నారు.

**మరో ఘటనలో తల్లీపిల్లలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన మరో ఘటనలో తల్లి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడుకు చెందిన చీమల బాలకృష్ణ కుటుంబం వారం రోజుల క్రితం అశ్వారావుపేట సమీపంలోని కోళ్లఫారంలో పనికి కుదిరింది. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి నిన్న విస్సన్నపేట మండలం చంద్రుపట్లలో బంధువుల పెళ్లికి బాలకృష్ణ హాజరయ్యాడు. పెళ్లి అనంతరం తిరిగి అశ్వారావుపేట వస్తుండగా మండలపల్లి సమీపంలో గుర్తు తెలియని కారు వెనకవైపు నుంచి ఢీకొట్టింది. దీంతోవారు ఎగిరిపడ్డారు. అదే సమయంలో సత్తుపల్లి వైపు నుంచి అశ్వారావుపేట వైపు వెళుతున్న లారీ వారిపైనుంచి దూసుకెళ్లింది. ఈ ఘటనలో లక్ష్మి (28), శరణ్య శ్రీ (8), షణ్మిక (6) అక్కడికక్కడే మృతి చెందారు. బాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ క్లీన్ స్వీప్..



-మొదటి పేజీ తరువాయి

మరో బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం రేవంత్ సమక్షంలో వెంకట్రావ్ హస్తం పార్టీలో చేరారు. కాగా, తెల్లం వెంకట్రావ్ కొద్దిరోజులుగా కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

కాగా, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ నేడు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే సెగ్మెంట్లలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి సమక్షంలో వెంకట్రావ్ హస్తం పార్టీలో చేరారు.

ఇదిలా ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన వెంటనే వెంకట్రావ్ సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ను కలిశారు. దీంతో, అప్పటి నుంచే ఆయన కాంగ్రెస్‌లో చేరుతున్నారనే చర్చ నడిచింది. ఇక, గత కొన్ని రోజుల క్రితమే మంత్రి తుమ్మల నాగేశ్వర్?రావు ఆధ్వర్యంలో జరిగిన మహబూబాబాద్? పార్లమెంట్? నియోజకవర్గ కాంగ్రెస్? ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే తెల్లం కూడా ప్రత్యక్షమయ్యారు. బీఆర్ఎస్ ?ఎమ్మెల్యేగా ఉండి, కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొనడం, గెలుపు వ్యూహాలపై చర్చించడం గమనార్హం. మరోవైపు.. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభా వేదికపైన కూడా ఆయన కూర్చున్నారు.

అయితే, ఇటీవలి కాలంలో తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారిన విషయం తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో పలు పార్టీల నేతలు ఇతర పార్టీల్లోకి జంప్ చేస్తున్నారు. ఇక, పార్టీ చేరిన వెంటనే వారికి టికెట్ కూడా రావడం విశేషం. దీంతో, మొదటి నుంచి పార్టీలో ఉన్న వారు హైకమాండ్‌పై సీరియస్ అవుతున్నారు. తమకు కాకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని టికెట్ ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు.

భద్రాచలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా తెల్లం వెంకటరావు విజయం సాధించారు. జిల్లాలో బిఆర్ఎస్ గెలిచిన ఏకైక స్థానం ఇదే. వాస్తవానికి తెల్లం వెంకటరావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అనుచరుడు. పొంగులేటితో పాటే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరారు. ఆ తర్వాత భద్రాచలం టికెట్ విషయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పొడెం వీరయ్యకి ఇవ్వడంతో బిఆర్ఎస్?లో చేరి టికెట్ తెచ్చుకున్నారు. స్వల్ప మెజారిటీతో అనూహ్యంగా విజయం సాధించారు తెల్లం వెంకటరావు. ఫలితాలు తర్వాత కాంగ్రెస్ లో చేరతారని ప్రచారం జరిగినా.. అప్పట్లో తెల్లం వెంకటరావు ఆ ప్రచారాన్ని ఖండించారు.

ఆ తర్వాత కొద్ది రోజులకు కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్?ను కలిశారు. భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్లు పథకం ప్రారంభోత్సవం, అదే రోజు మణుగూరు కాంగ్రెస్ బహిరంగ సభలో తెల్లం వెంకటరావు పాల్గొనడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని అంతా అనుకున్నారు. బిఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కాంగ్రెస్ సమావేశాలు, సభలకు హాజరవుతూ వచ్చారు. అయితే ఆదివారం సీఎం రేవంత్ సమక్షంలో మంత్రి పొంగులేటి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది కాంగ్రెస్. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుకున్నది సాధించారు అని జిల్లాలో చర్చ జరుగుతోంది. ఎన్నికల ముందు ఖమ్మం జిల్లాలో పాలిటిక్స్ కాక రేపాయి. రాష్ట్రంలోనే అధికార బిఆర్ఎస్?లో ఉంటూ తిరుగుబాటు బావుటా ఎగురవేసి.. కేసిఆర్?తోపాటు ఇతర నేతలపై విమర్శలు సంధించారు పొంగులేటి. జిల్లా వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పెడుతూ కాక పుట్టించారు. తనకు బిఆర్ఎస్ చేసిన అవమానం, ఇబ్బందులు ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. బిఆర్ఎస్ ప్రభుత్వంను ఓడించి.. కెసిఆర్‌ను గద్దె దించడమే తన లక్ష్యం అని గట్టిగా సవాల్ చేశారు.

## ఉపశమనం..




-మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

సోమవారం వనపర్తి, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీస్తాయని.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్య, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. మంగళవారం పలుచోట్ల తేలికపాటి జల్లులు కురుస్తాయని చెప్పింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు ములుగు, భూపాలపల్లి, మెదక్ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఉరుములు, మెరుపులతో వానలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

**కాస్త ఉపశమనం.. నాలుగు రోజుల వర్ష సూచన**

ఇప్పటికే తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు కాస్త ఉపశమనం లభించనున్నట్లు తెలుస్తోంది. ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులు రాష్ట్రానికి వర్ష సూచన ఉన్నట్లు ఐఎండీ పేర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఈరోజు ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షం పలు జిలాల్లో కురిసే అవకాశం ఉంది, ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాలకు వర్ష సూచనతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ. రేపు అదిలాబాద్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ మంచిర్యాల్ నిర్మల్ నిజామాబాద్ జగిత్యాల కరీంనగర్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు మెదక్ కామారెడ్డి జిల్లాలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉండడంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



-మొదటి పేజీ తరువాయి

తర్వాత నేత, గాండ్ల సామాజిక వర్గాల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం. సంచార జాతుల కోసం కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం. ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. బీఆర్ఎస్ మాదిరిగా పార్టీ కార్యకర్తలకు లబ్ది చేకూర్చడం లేదు. గడిచిన 9 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ అస్తవ్యస్థం చేశారు. రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నాం. రైతులను లూటీ చేసిన కేసీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఓ వైపు రైతు బంధు ఇచ్చి.. మరో వైపు మిల్లర్లతో కలిసి బీఆర్ఎస్ నేతలు దోపిడీకి దిగారు. ఇప్పుడు రైతుల కోసం ధర్నాలు చేసే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదు. వర్షపాతం తక్కువగా ఉందని, కరువు వస్తుందని 2023 అక్టోబర్‌లోనే బీఆర్ఎస్ అనుకూల పత్రికలో రాశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కరువు తెచ్చిందని కారు కూతలు కూస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన బ్యారేజీలు కుంగిపోతున్నాయి" అని శ్రీధర్ బాబు విమర్శించారు.

## తెలంగాణ రాష్ట్రానికి హీట్ వేవ్స్ అలెర్ట్

**తెలుగు రాష్ట్రాల్లో మండుతున్న ఎండలు**

**సాధారణం కన్నా 6 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు**

**64 మండలాల్లో తీవ్ర వడ గాలులు, 222 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం**

**గ్రేటర్ హైదరాబాద్ లో 42 డిగ్రీలకు పైగా టెంపరేచర్ నమోదు**

**మరో రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలు జారీ**

**హైదరాబాద్/విజయవాడ:** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతున్నాయి. ఏపీలో సాధారణం కన్నా 6 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 64 మండలాల్లో తీవ్ర వడ గాలులు, 222 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం.. మండుతున్న ఎండల తీవ్రతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో వాతావరణ శాఖ అధికారులు రాష్ట్రానికి హీట్ వేవ్స్ అలెర్ట్ ప్రకటించారు. ఎండ వేడిమితో పాటు వడగాలుల తీవ్రత పెరిగింది. 11 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ లో 42 డిగ్రీలకు పైగా టెంపరేచర్ నమోదవుతోంది. రోడ్లపైకి రావాలంటే జనం జంకుతున్నారు. రాష్ట్రంలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. మరో రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.

గత పది రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతం. ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే.. ఇక మే నెలలో ఉష్ణోగ్రతలు ఎంత దారుణంగా ఉంటాయోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో విపరీతమైన వడగాలులు వీస్తున్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోలేక ప్రజలు చల్లని పానియాలవైపు పరుగులు తీస్తున్నారు.

**ఏపీలో ..** విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూ.గో, విశాఖలో వడగాలుల ప్రభావం ఉంటుందని, అల్లూరి, బాపట్ల, ఏలూరు, గుంటూరు, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, పశ్చిమగోదావరి జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచించింది. మరో రెండు రోజుల్లో ఉత్తర కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

# సంపాదకీయం

## ఇండియా కూటమి మ్యానిఫెస్టో

ఎలాగైనా అధికారంలోకి రావాలి.. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి.. ఈ లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రూపొందించినట్టు కనిపిస్తోంది. స్వాతంత్ర అనంతరం దేశాన్ని పరిపాలించడం మొదలుపెట్టిన కాంగ్రెస్ .. పదేళ్ల క్రితం వరకు అధికారంలో కొనసాగింది. అనేక రాష్ట్రాలను పరిపాలించింది. నాడు ఘనం.. నేడు అధ్వానం అనే సామెత తీరుగా ప్రస్తుతం ఆ పార్టీ పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గత 10 సంవత్సరాల నుంచి పోల్చి చూస్తే ఆ పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. ఇలాంటి క్రమంలోనే ఆ పార్టీ ఐటీ లొసుగులు ఇటీవల వెలుగు చూసాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెట్టింది. ఇలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాలంటే కచ్చితంగా అధికారంలోకి రావాల్సిన అనివార్యత కాంగ్రెస్ పార్టీది. అందువల్లే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మేనిఫెస్టో రూపొందించింది.ఎన్నికల సమయంలో ఎలాంటి హామీలు ఇస్తామనే దానిమీద చాలావరకు రాజకీయ పార్టీలు దృష్టి పెడుతుంటాయి. గంపగుత్తగా ఓట్లను దక్కించుకునేందుకు ఆకర్షణీయమైన హామీలను తెరపైకి తెస్తుంటాయి. అలాంటి మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించింది. ఈ మేనిఫెస్టోలో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ఒక హామీని ఇచ్చింది.. ఆ హామీని కనుక ప్రజలు నమ్మితే ఇండియా కూటమిలో ఎటువంటి పార్టీల అవసరం లేకుండానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలదు. అంతేకాదు ప్రతి మహిళ ఈ హామీని గనక నమ్మితే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేయగలదు. కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించిన మేనిఫెస్టోలో ఉన్న హామీ ప్రకారం.. దేశంలోని ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు చెల్లిస్తారట. అంటే స్థూలంగా నెలకు 8,500. అంత మొత్తంలో నగదంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఒక చిన్న స్థాయి ఉద్యోగి సంపాదించే మొత్తం అది. కేవలం ఆడవారిగా పుట్టినందుకు కాంగ్రెస్ పార్టీ ఆ స్థాయిలో నజరానా ఇస్తుందన్నమాట.ఈ హామీలో చిన్నపాటి తిరకాసు ఉంది.. పేదింటి ఆడవారికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తారట. అంటే తెల్ల రేషన్ కార్డుతో ఈ పథకాన్ని అనుసంధానం చేస్తారని సమాచారం. అయినప్పటికీ ఇది చాలా పెద్ద హామీగానే లెక్కలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి.. ఈ హామీని గనక అమలు చేస్తే ప్రభుత్వం మీద ప్రతి ఏడాది లక్షల కోట్ల భారం పడుతుంది..మరోవైపు నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తుందని వివిధ సర్వే సంస్థలు చెబుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల పర్వంలో ఇచ్చిపుచ్చుకోవడాలు మొదలైపొయ్యాయి. తామొస్తే ఏమిస్తామో చెప్పుకుంటూ మేనిఫెస్టోల మేజిక్‌ని జోరుగా షురూ చేశాయి జాతీయ పార్టీలు. ఈ విషయంలో మేమే ఫస్ట్ అంటూ హామీల పుస్తకాన్ని జనం ముందుంచింది హస్తం పార్టీ. ఇటీవలి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిందాన్ని గుర్తు చేస్తూ ఈసారి అంతకుమించి చేస్తాం.. అంటూ గట్టిగానే వాగ్దానం చేస్తోంది. ఆలిండియా కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోను, అందులోని గ్యారంటీల పరంపరను దేశమంతా ఆసక్తిగా గమనిస్తోంది. దేశవ్యాప్తంగా మారుమోగుతున్న మోదీ చరిష్మాను, ఆయనిస్తున్న గ్యారంటీ సౌండ్‌ను గ్యారంటీలతోనే తిప్పికొట్టాలని డిసైడైంది కాంగ్రెస్ పార్టీ. అందులో భాగంగానే.. పాంచ్ న్యాయ్.. పచీస్ గ్యారంటీస్.. అంటూ 48 పేజీల మేనిఫెస్టోకు కలర్‌ఫుల్ టచింగ్ ఇచ్చుకుంది కాంగ్రెస్ పార్టీ. భారతీయ జనతా పార్టీ కూడా అదే విశ్వాసాన్ని ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి పథకాలు ప్రకటించడం సరికాదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటున్నారు. కానీ ఈ సమయంలో అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీలు కనీసం ఆ దిశగా ఆలోచించేందుకు భయపడే పథకాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ఈ పథకం మాత్రమే కాదు, చాలా వరాలు ప్రకటించింది. అయితే వీటన్నింటినీ కాంగ్రెస్ పార్టీ స్వయంగా వెల్లడించింది. అలాంటప్పుడు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే.. ఈ హామీలను ఏం చేస్తుందనేది అసలు ప్రశ్న. . దేశవ్యాప్తంగా 8 కోట్ల మందికి కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల పంపిణీ జరుగుతుందట. విద్యారుణాలు మాఫీ చేయడంతో పాటు.. ప్రభుత్వ ఉద్యోగాల పరీక్ష ఫీజుల రద్దు చేస్తామంటూ యువతను మెస్మరైజ్ చేస్తోంది కాంగ్రెస్ మేనిఫెస్టో. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగింపు, అగ్నివీర్ స్కీమ్ రద్దు, రైల్వే ప్రైవేటీకరణ నిలిపివేత, జమ్ము కాశ్మీర్‌కి రాష్ట్ర హోదా లాంటి ప్రామిస్‌లు కూడా ఇక్కడ ఆసక్తికరం. ఎలక్టోరల్ బాండ్స్‌తో పాటు పెగాసెస్ లాంటి కుంభకోణాలపై విచారణ జరిపిస్తామంటోంది హస్తం పార్టీ. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకొస్తేనే, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి ఐతేనే ఇవన్నీ చెయ్యగలమని చెప్పకనే చెబుతోంది కాంగ్రెస్ పార్టీ. కానీ.. ఇండీ కూటమి ఉమ్మడి అభ్యర్థి కాన్సెప్ట్‌ని వర్కవుట్ చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఫ్యూచరేంటి.. ? ఐతే కామ్రేడ్లకు, కాంగ్రెస్‌కీ మధ్య పొత్తు ప్రసక్తులే లేని తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి అభ్యర్థి కాన్సెప్ట్ ఏమైనట్టు..? ఇన్ని ప్రశ్నల నడుమ దేశవ్యాప్తంగా ఇంట్రస్టింగ్ టాపిక్‌గా మారింది కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో.ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే కాంగ్రెస్ పార్టీ ఆ హామీ నుంచి కచ్చితంగా తప్పించుకుంటుంది. అలాంటప్పుడు ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తున్నప్పుడే కూటమి పార్టీలతో కలిసి ఆ కార్యక్రమం చేపడితే బాగుండేది. కానీ కాంగ్రెస్ ఆ పని చేయలేదు. అలాంటప్పుడు సొంతంగా ఎందుకు మేనిఫెస్టో విడుదల చేసిందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీ వద్ద సమాధానం లేదు

# దళితుల్లోనూ.. ఇంత వివక్షా?

రాజ్యాధికారం దక్కని కులాలు అంతరించిపోతాయని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే చెప్పిన మాటలు ఎప్పటికి అక్షర సత్యమే . అట్టడుగు వర్గాలకు సైతం రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశంతో ఆయన దేశ పౌరులందరికీ ఓటు హక్కు కల్పించాడు. రాజ్యాంగ రక్షణతో పాటు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారు. కానీ ఈ వర్గాల్లో కూడా నేటికీ అసమానతలు ఎదుర్కొంటున్నారు. భారత రాజ్యాంగం దళిత వర్గాలకు రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, ఈ వర్గాల్లో కూడా నేటికీ అసమానతలు ఎదుర్కొంటున్నారు. అందరం దళితులమేనన్న నెపంతో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో షెడ్యూల్డ్ కులాల్లో మాల మాదిగ కులాలే లబ్ధి పొంది మిగతా కులాలు అణగదొక్కబడ్డాయి. ఇదే పలు కేంద్ర నివేదికలు సైతం రుజువు చేశాయి. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో మూడు ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో ఇంతకాలం అన్యాయానికి గురైన ఉపకులాలను విస్మరించి, ఇన్నేళ్లుగా అధికారాన్ని అనుభవించిన మాల, మాదిగ కులాలే మాకంటే మాకు అన్యాయం జరిగిందని మాకే మొత్తం ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని పోరాడుతుండడాన్ని చూస్తే విస్మయం కలుగకమానదు. మళ్ళీ వీరే బహుజన రాజ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నమంటారు. ఇదేం న్యాయం?

2011 అధికారిక లెక్కల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర జనాభా 3,63,37,160 కోట్లు. ఇందులో షెడ్యూల్డ్ కులాల జనాభా 63,60,158 లక్షలు అంటే రాష్ట్ర జనాభాలో 17. 50 శాతం. దళితుల్లో మాదిగలు 25,09,992 లక్షలు అంటే 39 శాతం, రాష్ట్ర జనాభాలో 6.9 శాతం. మాలలు 17,05,448 లక్షలు అంటే 27 శాతం, రాష్ట్ర జనాభాలో 4.6 శాతం. ఇక ఇందులోనే అత్యంత వెనుకబడ్డ కులాల( ఉప కులాలు) జనాభా 21,44,718 లక్షలు. అనగా దళిత జనాభాలో వీరు 34 శాతం రాష్ట్ర జనాభాలో 5.9 శాతం మేర ఉన్నారు. ఇక్కడ మరొక అన్యాయం ఏమిటంటే మాల, మాదిగలకు కుల ధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ ఇస్తే ఉపకులాలకు మాత్రం ఆర్డీవో ద్వారా ఇస్తారు. దీనివల్ల ఉపకులాల ప్రజలు అధికారుల ఇబ్బందులకు తాళలేక లక్షలాది మంది ఉపకులాల ప్రజలు మాల, మాదిగ కుల పత్రాలు పొందడం వల్ల ఈ రెండు కులాల జనాభా అధికారిక లెక్కల్లో పెరిగింది. కానీ వాస్తవ జనాభా వీరికంటే ఎక్కువగా ఉంటుంది. అందుకే దళితుల్లో కులగణన చేయాలని ఎప్పటినుండో డిమాండ్ చేస్తున్నాం.

ఇక రాజకీయ అవకాశాల విషయానికొస్తే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42 ఎంపీ స్థానాలు గానూ, 7 ఎస్సీ రిజర్వుడు, 294 ఎమ్మెల్యే స్థానాలలో 48 స్థానాలు రిజర్వుడు. వీటిని అధిక శాతంమాలలు దక్కించుకోగా, మాదిగలు ద్వితీయ స్థానంలో వినియోగించుకున్నారు. ఆనాటికి ఉపకులాల ఊసేలేదు. రాష్ట్ర విభజన తర్వాత మన తెలంగాణా రాష్ట్రంలో ఉన్న 119 అసెంబ్లీ స్థానాలలో 19 ఎస్సీ రిజర్వుడు కాగా,17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 3 స్థానాలు దళితులకు కేటాయించబడ్డాయి. ఈ మూడు స్థానాలలో అనేక దశాబ్దాలుగా పెద్దపల్లి నియోజకవర్గంలో మాల సామాజిక వర్గానికి చెందిన గుడిసెల వెంకటస్వామి కుటుంబం, నాగర్ కర్నూల్ నుంచి మాదిగ సామాజిక వర్గం నుండి మంద జగన్నాథం, కంటోన్మెంట్ సికింద్రాబాద్ నుంచి మాదిగ సామాజిక వర్గానికి చెందిన నంది ఎల్లయ్య గార్లు ప్రాతినిధ్యం వహించారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత వరంగల్ పార్లమెంటు ఎస్సీ నియోజకవర్గం ఏర్పడింది ఇక్కడ నుండి కూడా ఎక్కువ మాదిగలే ప్రాతినిధ్యం వహించారు.

ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోని, అసెంబ్లీ స్థానాలలో ఎస్సీ ఉప కులాల సంఖ్య నిర్ణయాత్మక శక్తిగా ఉంటుంది. 2018 పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ జనాభా అధికంగా ఉన్న అందులోనూ ఉపకులాల సంఖ్య అధికంగా ఉన్న పెద్దపల్లి నియోజకవర్గంలో మొదటిసారిగా ఎస్సీ ఉపకులమైన నేతకానీ కులానికి చెందిన బోర్లకుంట వెంకటేష్ నేతకు పార్లమెంట్ సభ్యునిగా అవకాశం లభించింది. కానీ ఆ పరిస్థితి నేడు లేదు. అందుకే ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో సామాజిక న్యాయ ప్రకారంగా ఒక స్థానం మాదిగలకు రెండవ స్థానం మాలలకు మూడవ స్థానం ఉప కులాలకు దక్కాలి. కానీ మాల మాదిగ కులాలకు చెందిన వారే మాకు అన్యాయం జరిగిందంటే మాకన్యాయం జరిగిందని వాదులాడుకుంటూ మా ఎస్సీ ఉపకులాలకు అవకాశం రాకుండా గొంతు నొక్కుతున్నారు. పైగా దళితులకు రిజర్వ్ చేయబడ్డ 19 అసెంబ్లీ స్థానాలలో పది స్థానాల్లో మాదిగలు ప్రాతినిధ్యం వహిస్తుండగా మిగతా తొమ్మిది స్థానాలలో మాలలు అధికారాన్ని అనుభవిస్తున్నారు. కానీ సామాజిక న్యాయం, జనాభా దామాషా ప్రకారం వెనుకబడ్డ దళిత ఉపకులాలకు ఆరు స్థానాలు దక్కాల్సి ఉండగా ఎక్కడా అవకాశమివ్వలేదు.

ఒకవైపు మాలల వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మిగతా వెనుకబడ్డ దళిత కులాల కోసం వర్గీకరణ చేయాలని మాదిగ దండోర పేరుతో ఒక వర్గం ఉద్యమిస్తుంటే, ఎస్సీలను వర్గీకరించొద్దని మాల మహానాడు పేరుతో మరొక వర్గం ఉద్యమాలు చేస్తూ ఈ రెండు కులాలు ప్రభుత్వాల ఆధిపత్యం చెలాయిస్తూ మిగతా 57 కులాలను ఎదగనివ్వకుండా అణచివేస్తున్నారు. సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర మంత్రుల వరకు ఈ రెండు కులాలే దళితుల ప్రయోజనాలు అనుభవిస్తున్నారు. నాటి నుండి నేటి వరకు దళితుల్లో వెనుకబాటులో ఉంచబడ్డ ఈ కులాల పేర్లు బయటకు తెలియకుండా, ఈ కులాల సమస్యలు పరిష్కరించకుండా వీరికి మాదిగ ఉపకులాలు, మాలఉపకులాలనే ముద్ర వేసి వీరందరి ప్రయోజనాలు రెండు కులాలే పొందుతుండడం అన్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఈ నాటికి ఈ కులాల వారికి కనీసం నామినేటెడ్ పదవులు సైతం దక్కలేదు. ప్రభుత్వ పథకాలలో ఒక్క శాతం కూడా ఈ కులాలకు అందలేదు. ఈ కులాలన్నీ కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోయాయి. దళితుల్లోనే ఇంత వివక్ష, ఆధిపత్యం ఉంటే ఇక రిజర్వేషన్లు ఎవరికోసమో ఆలోచించాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ఈ వివక్షతను కొనసాగించకుండా వెనుకబడ్డ దళిత కులాల వృత్తులు సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పరచాలి. ఈ కులాలను ఉపకులాలుగా కాకుండా అత్యత వెనుకడిన షెడ్యూల్డ్ క్యాస్ట్‌గా గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, నామినేటెడ్ ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాలను కేటాయించాలి. ఈ కులాలకు శాశ్వత న్యాయం చేకూర్చడానికి ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాల మాదిగ కులాలతో సంబంధం లేకుండా ఈ కులాలన్నింటిని 'ఏ' వర్గంలో చేర్చి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయించాలి. ఇప్పటివరకు అధికారాన్ని అనుభవించిన కులాలు రిజర్వుడు స్థానాలను వదిలి ఇంతవరకు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించని కులాలకు అవకాశం కల్పించి తాము మాత్రం జనరల్ స్థానాల్లో పోటీ చేస్తే అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం జరుగుతుంది.

# భారత్ బాయ్‌కాట్

ఉన్నట్టుండి బంగ్లాదేశ్‌లో 'బాయ్‌కాట్ భారత్?' నినాదం ఊపందుకున్నది. ఈ నినాదానికి మద్దతుగా భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను కొనవద్దని, వాడవద్దని బంగ్లాదేశ్ ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. నిన్నమొన్నటి దాకా భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించిన బంగ్లా ఉన్నట్టుండి వ్యతిరేకత దిశగా పయనిస్తున్నది. కారణాలేమైనా భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బంగ్లా అవలంబిస్తున్న తీరు అధికార బీజేపీపై ఎటువంటి ప్రభావం చూపిస్తుందోనన్న ఆందోళన ఇప్పుడు వ్యక్తమవుతున్నది. అసలు బంగ్లాలో భారత్‌కు వ్యతిరేక పరిస్థితులకు దారితీసిన కారణాలేమిటో చూద్దాం. 2024 జనవరిలో జరిగిన ఎన్నికల్లో షేక్ హసీనా ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ బంగ్లాదేశ్‌లో ఐదోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో ప్రధానిగా షేక్ హసీనా మరోసారి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమె అధికారంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియా వేదికగా మొదలైన ఈ ప్రచారం మరింత ఊపందుకున్నది. ఇప్పుడు ఆ స్లోగన్ ఒక ఉద్యమంగా మారింది. బంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుంటున్నదని, తమ సొంత ప్రయోజనాల కోసమే షేక్ హసీనాను మళ్లీ ప్రధానిగా చేశారంటూ ఐరోపా, అమెరికాలో ఉంటున్న ప్రవాస బంగ్లాదేశీయులు ఈ ప్రచారాన్ని మొదలుపెట్టారు. బంగ్లాదేశ్ ఉనికికి కారణం భారతదేశం. వారి ఆశలకు, ఆకాంక్షలకు తగ్గట్టు బంగ్లాదేశ్‌ను ఏర్పాటుచేసిన భారత్ అంటే.. ఆ దేశీయుల్లో ప్రత్యేకమైన అభిమానం ఉన్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. భారత్‌తో కలిసి ఎక్కువ భూ సరిహద్దులు కలిగి ఉన్న ఈ దేశం వాణిజ్య అవసరాల కోసం భారత్‌పైనే ఆధారపడుతున్నది. అంతేకాదు.., భారత్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన దేశంగా పేరున్నది. అలాంటి దేశంలో ఇప్పుడు కొత్తగా 'బాయ్‌కాట్ భారత్' అన్న నినాదం ప్రారంభం కావడమే కాదు, అంతకంతకూ విస్తరిస్తున్నది. దీనికి కారణమేమిటి? దీని వెనుక ఉన్నదెవరు? ఇప్పుడే ఈ వ్యవహారం తెరమీదికి రావడానికి కారణాలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలను పరిశీలి స్తే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా



ప్రారంభమైన ఈ దుష్ప్రచారానికి మద్దతుగా భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను కొనవద్దని, వాడవద్దని బంగ్లాదేశ్ ప్రజలను ప్రచారకులు కోరుతున్నారు. ప్రస్తుతం పారిస్‌లో ఉంటున్న బంగ్లాదేశీ వైద్యుడు పినాకీ భట్టాచార్య ఈ ఆన్‌లైన్ ఉద్యమానికి తెర తీసినట్టుగా తెలుస్తున్నది. ప్రవాసీ బంగ్లాదేశీయుల పిలుపుతో బంగ్లాలోని కొన్ని వర్గాలు ఈ నినాదానికి తమ మద్దతు తెలియజేయడంతో అక్కడి ప్రతిపక్ష పార్టీ బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) దీన్ని రాజకీయాస్త్రంగా మార్చుకున్నది. 'బాయ్‌కాట్ భారత్' నినాదాన్ని అందిపుచ్చుకొని ప్రధాని షేక్ హసీనా భారత్ అవసరాల కోసమే పనిచేస్తున్నట్టుగా ప్రచారాన్ని షురూ చేశారు. తమ వాదనకు బలం చేకూరేలా వారు కొన్ని వాదనలను వినిపిస్తున్నారు. అందులో ముఖ్యమైనది తాజాగా ముగిసిన బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికలు. ఇవి అత్యంత వివాదాస్పదమైనవిగా ముద్రపడ్డాయి. ఎన్నికలను ప్రతిపక్షాలు బహిష్కరించడంతో హసీనా ప్రధానిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆమె విజయం సాధించారన్న వార్తలు వచ్చిన వెంటనే.. భారత ప్రధాని మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలుపటం, మద్దతును ప్రకటించడమే దీనికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.

ఇదిలా ఉంటే, బంగ్లాదేశ్‌లో 'బాయ్‌కాట్ భారత్' ఉద్యమం అక్కడి ప్రజల్లో కాకుండా రాజకీయ ఎజెండాతోనే ప్రారంభమైనట్టుగా పలువురు విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ వ్యవహారం ట్రెండింగ్‌లో కొనసాగడమే తప్ప వాస్తవంగా ఈ అంశానికి బంగ్లా ప్రజల నుంచి ఎటువంటి మద్దతు లేదని కొందరు చెప్తున్నారు. 'బాయ్‌కాట్ భారత్' ఉద్యమంపై ఆ దేశ ప్రధాని షేక్ హసీనా తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇండియా నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులను 'బాయ్‌కాట్ చేయాలంటే ప్రతిపక్ష బీఎన్‌పీ నేతలు ముందు తమ భార్యల చీరలన్నింటినీ కాల్చేయాలి' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతల భార్యలు భారత్‌కు వెళ్లి భారీ సంఖ్యలో చీరలు కొనుగోలు చేయడం, వాటిని బంగ్లాదేశ్‌లో విక్రయించడాన్ని తాను చూశానని చెప్పిన ప్రధాని షేక్ హసీనా వాటన్నింటినీ మీరు కాల్చేస్తారా? 'భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న మసాలాలు.. ఉల్లిపాయలు.. అల్లం.. వెల్లుల్లి లాంటివి లేకుండా విపక్ష నేతలు.. వారి కుటుంబాలు తమ వంటలను తయారుచేసుకొని తినాలి' అని చురకలంటించారు. అయితే, ఇక్కడే మరో అంశాన్ని మనం ప్రస్తావించాలి. మాల్దీవుల్లోనూ భారత వ్యతిరేక నినాదంతోనే మహ్మద్ మాయిజ్జు అక్కడ అధికారంలోకి వచ్చారు. తాజాగా బంగ్లాదేశ్‌లోనూ ఇదేతరహా వ్యూహాన్ని కొంతమంది భారత వ్యతిరేకశక్తులు అమలు చేయడానికి సిద్ధమైనట్టు స్పష్టంగా తెలుస్తున్నది. ఇదిలా ఉంటే రంజాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌కు 50 వేల టన్నుల ఉల్లిగడ్డలను పంపాలని భారత్ నిర్ణయించడం గమనార్హం.

# ఓపెన్ వర్సిటీ స్థాపకులు

అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ పేరు రాగానే రెండు ప్రధాన అంశాలు గుర్తుకు వస్తాయి. ఒకటి భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి, ఆయన ఆహ్వానంపై హాజరైన, విద్యాభ్యాస సమయంలో ఆయనకు సన్నిహితంగా మెదిలిన ఎన్టీ రామారావుకు ఆ సంఘటనే రాజకీయాల లోకి రావడానికి ప్రేరణగా భావించడం, రెండవది చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ఇరువురు భవనం మంత్రివర్గంలో పని చేయడం. భవనం వెంకట్రామ్ (జూలై 18, 1931 – ఏప్రిల్ 7, 2002) అని అందరూ పిలిచే భవనం వెంకట్రామిరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 9వ ముఖ్యమంత్రి. ఆయన 1982 ఫిబ్రవరి 24 నుండి సెప్టెంబర్ 20 వరకు ఏడు నెలల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించారు. రాష్ట్ర గత ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆయన మంత్రి వర్గములో కలసి మంత్రులుగా పనిచేశారు. వెంకట్రామ్ 1931 జూలై 18 న గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం గొల్లపాడు గ్రామంలో జన్మించారు. ఆయన గుంటూరు పట్టణములో న్యాయవాద వృత్తి ప్రాక్టీసు చేసేవారు. రాజకీయాలలో రాకముందు ఆయన పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వములో మంత్రి అయిన కందుల ఓబులరెడ్డి దగ్గర పర్సనల్ అసిస్టెంటుగా పనిచేశారు. 1978లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వములో విద్యా శాఖా మంత్రిగా చేరి శాసన మండలికి నియమితుడైనారు. వెంకట్రామిరెడ్డి కుల రాజకీయాలకు వ్యతిరేకముగా పేరులోని రెడ్డి వదిలి వేశారు. తరువాత అధికారములోకి వచ్చిన అంజయ్య మంత్రివతంలో కూడా మంత్రిగా కొనసాగారు. కాంగ్రెస్ అధిష్టానంతో సన్నిహిత సంబంధాలు కలిగిన వెంకట్రామ్ 1982లో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గ అండతో ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి తన ఒకనాటి రూం మేట్ అయిన నందమూరి తారక రామారావు ను ఆహ్వానించారు. ఆయన హాజరు కాగా, ఆ సంఘటనే రామారావుకు రాజకీయాలలోకి రావలన్న ఆలోచనకు బీజము పడినదని చెబుతారు. పలనాడు ప్రాంతానికి చెందిన వెంకట్రామ్... నందమూరి తారక రామారావుకు గుంటూరు లోని ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల (ఎ.సి.కాలేజి)లో చదివే రోజులలో సన్నిహిత స్నేహితులు. 7 నెలల పాలన తర్వాత ఆయన అధిష్టాన వర్గము కోరిక మేరకు రాజీనామా చేసి కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు మార్గము సుగమము చేశారు. 1982లో దేశములోనే మొదటిదైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఓపెన్ యూనివర్శిటీ) ను నెలకొల్పడం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా సాధించిన పనులలో ఒకటి. కొంతకాలం రాజకీయ సన్యాసము తరువాత వీ.పీ.సింగ్ నేతృత్వంలో జనతా దళ్ పార్టీలో చేరి, తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.

# కలిసి కట్టుగా సభ సక్సెస్ చేశారు

**ఇదే స్ఫూర్తితో ముందుకు కదలండి**
**పక్కా ప్రణాళికతో ఎన్నికలకు వెళ్ళండి**
**మెదక్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయ్యండి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**సీఎంను కలిసిన నీలం మధు ముదిరాజ్**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** తుక్కుగూడలో జరిగిన జనజాతర సభ సక్సెస్ లో కలిసికట్టుగా ముందుకు కదిలి మెదక్ పార్లమెంటు తరపున జన సమీకరణ చేసి విజయవంతం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ విజయవంతానికి కలిసి పనిచేసిన నీలం మధు ను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. సభను విజయవంతం చేసిన స్ఫూర్తితో ప్రజలలోకి వెళ్లాలని సూచించారు. అందరి నాయకులతో ఐక్యంగా కలిసి ముందుకు వెళ్లి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## పాఠశాల అభివృద్ధికి రూ.50 వేల విరాళం



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణ కోసం ఆదిలాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు బజరంగ్ అగర్వాల్ రూ.50000/- విరాళం అందజేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరై భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భజరంగ్ అగర్వాల్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే పాఠశాలలు బాగుంటేనే మన సమాజం బాగుంటుందని అన్నారు. అందుకోసమే పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా విరాళం అందించానన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.రాబోయే రోజుల్లో ఈ పాఠశాల మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి అంకతి రవీందర్ , పాఠశాల కార్యదర్శి మంగనాలే బాలాజీ, పాఠశాల కోశాధికారి ఛాయా, పాఠశాల సభ్యులు గిత్తే భరత్, పిఎసిఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, శంభాజీ చాటే, రావణ్ ముండే, నీలకంట్ అప్పా,పాఠశాల ప్రధానాచార్యులు కొండా రమాదేవి, సహ ఆచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విస్తృతంగా కొనసాగుతున్న ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్ ప్రచారం



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సుభాష్ రాథోడ్ విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గతంలో గెలిచిన నాయకులు అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఇప్పుడు మళ్లీ ఓటేసి గెలిపించాలని ఓట్ల సమయంలో ప్రజల మధ్యకు వచ్చారని అన్నారు. గ్రామ స్థాయి నుండి వచ్చిన నాకు ఏరకంగా అభివృద్ధి చేయాలో తెలుసునని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కావాల్సిన నిధులు ఎంత, ఆ లెక్క మరియు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఇచ్చోడా, నేరడిగొండ మండలాలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కేంద్రం ప్రభుత్వం గిరిజనులకు కోసం కేటాయించిన ఒక లక్ష ముప్పై వేల కోట్ల గిరిజన అభివృద్ధి ఫండ్ లో జిల్లా కు రావల్సిన వాటను గెలిచిన రెండు నెలలో తీసుకువచ్చి ఆదివాసి, గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్ర్యమంలో హారన్ మారుతి, కత్తే సాయికుమార్ , హారాన్ నిలేశ్ పటేల్ తదితరులు ఉన్నారు.

## భారతదేశ గౌరవ పురస్కారాలు అందుకున్న సామాజిక ఉద్యమ నేత పుట్టి భాస్కర్




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** హైదరాబాదులోని తెలంగాణ సరస్వతి పరిషత్ భవనంలో మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఇండియన్ హానరబుల్ అవార్డ్స్ 2024 వివిధ రంగాలలో సేవా రంగ కార్యక్రమాలు చేసిన వారికి అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. మయూరి ఆర్ట్స్ సంస్థ అధినేత శ్రీమతి మయూరి రాధ ఆధ్వర్యంలో అవార్డ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బింగి నరేందర్ గౌడ్(వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధినేత) దత్తు,డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పుట్టి భాస్కర్ కు భారతదేశం గౌరవ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద, తలపెట్టిన సేవా కార్యక్రమాలు పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తానని సామాజిక ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని పుట్టి భాస్కర్ తెలియజేసినారు ఈ అవార్డుకు సహకరించిన మయూరి సంస్థ అధినేత్రి శ్రీమతి మయూరి రాధా దత్తుసిర్ , బింగి నరేందర్ గౌడ్ ,డాక్టర్ ఎర్పుల శ్రీనివాస్ అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

# పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలి



**హైదరాబాద్:** పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. "తెలంగాణ నుంచి కాంగ్రెస్ దేశ ప్రజలను మోసం చేయాలని చూస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకుని ఫిరాయింపుల అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇవ్వడానికి వెళ్తే స్పీకర్ సమయం ఇవ్వడం లేదు. రాహుల్ గాంధీ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తేవాలనుకుంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి. ప్రజలకు సాగు,త్రాగునీరు, కరెంటు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలం అయింది. మహిళలకు నెలకు 2,500 ఇస్తామని మోసపూరిత హామీ ఇచ్చి.. దాన్ని నెరవేర్చలేదు. ఇప్పుడు కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోలో మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామని చెబుతోంది. రైతులను ఆదుకోవాలని కేసీఆర్ మాట్లాడటం తప్పా? పదేళ్లు కష్టపడి సాధించిన ప్రగతిని కాంగ్రెస్ వంద రోజుల్లో నాశనం చేసింది. ప్రజలకు నీళ్లు ఇవ్వని సీఎం రేవంత్, మంత్రులు సిగ్గుతో తలదించుకోవాలి. ఢిల్లీకి కప్పం కట్టి తెలంగాణలో కుర్చీని కాపాడుకోవాలని అనుకుంటున్నారు. కేసీఆర్ ఎండలో రైతుల కష్టాలు చూడటానికి వెళ్తే సీఎం ఐ.పి.ఎల్ మ్యాచ్ చూడటానికి వెళ్లారు" అని జగదీష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**జేబు దొంగల్లా కాంగ్రెస్ దుర్మార్గపు పాలన కొనసాగుతోంది**

ఆరు గ్యారంటీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ వేదికగా కాంగ్రెస్ నేతలు మరో మోసానికి తెరలేపారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటిమూటలని తేలిపోయిందన్నారు. కర్ణాటక, తెలంగాణలో చేసినట్టే ప్రజలందరికీ కాంగ్రెస్ దోఖా ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్పు కొత్తగా ఉంటుందని ప్రజలు భ్రమ పడ్డారని 2014కు ముందు దుస్థితి వస్తుందని వాళ్లు అనుకోలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు మహిళలకు ఏడాదికి లక్ష ఇస్తామని మళ్లీ హామీ ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిని పక్కన పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. రాహుల్‌గాంధీకి చిత్తశుద్ధి ఉంటే ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించాలని సూచించారు. బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని సవాలు విసిరారు. రైతుబంధు అడ్డుకోబోమని కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి అన్నారు. రైతుబంధు ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఎవరూ అడ్డుకోరని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేసీఆర్ చెప్పారని అన్నారు. కేసీఆర్ వస్తుంటే కాంగ్రెస్ నేతలకు లాగులు తడిసినయ్ అని అన్నారు. అందుకే కేసీఆర్ వస్తున్నారని ప్రాజెక్టుల నుంచి నీళ్లు వదిలారని అన్నారు. లేవన్న నీళ్లు ఎట్ల వచ్చినయ్.. పనిచేయవన్న మోటార్లు ఎట్ల నడిచినయ్ అని ప్రశ్నించారు. పంటలు ఎండిన తర్వాత నీళు ్లస్తుంటే రైతులు నవ్వుకుంటున్నారని అన్నారు. ముందే నీళ్లు వదిలి ఉంటే పంటలకు నష్టం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు కేసీఆర్ రేయింబవళ్లు కష్టపడ్డారని చెప్పారు. పదేండ్లు కష్టపడి వ్యవసాయాన్ని కేసీఆర్ నిలబెడితే.. మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. సాగర్‌లో నీటిమట్టం ఇంతకంటే తక్కువ ఉన్నప్పుడు కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు.

వంద రోజుల్లో రాష్ట్రంలో వసూళ్లు చేసి ఢిల్లీకి కప్పం కడుతున్నారని విమర్శించారు. కుర్చీని కాపాడుకునేందుకు మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. మిల్లర్లు, క్రషర్ యజమానులు, కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్లకు కష్టపడుతున్నారని అన్నారు. మిల్లర్ల దయదాక్షిణ్యాలపై రైతులను వదిలేశారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఉన్న ధర పోయిందని రైతులు బాధపడుతున్నారని అన్నారు. నిన్న తుక్కుగూడలో జరిగిన సభలో కాంగ్రెస్ నేతల మాటల్లో రైతుల ప్రస్తావనే లేదని మండిపడ్డారు. మంత్రులకు ఐపీఎల్ చూడటానికి ఉన్న ప్రాధాన్యం రైతులపై లేదని అన్నారు. జేబు దొంగలు, పగటి దొంగల్లా కాంగ్రెస్ దుర్మార్గపు పాలన ఉందని మండిపడ్డారు. 2014 కంటే ముందు ఉన్న అరాచకాలు అన్నీ మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడితే కేసులు పెడతాం.. జైలులో పెడతామని కాంగ్రెస్ నేతలు ఉడత ఊపులకు పోతున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడైనా ఇలా కేసులు పెడతామని బెదిరించారా? అని ప్రశ్నించారు. ఎండిన పంటలకు తక్షణమే ఎకరానికి 25వేల చొప్పున పరిహారం అందించాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. అన్ని పంటలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని సూచించారు. రైతులకు వెంటనే రూ.2లక్షలు రుణమాఫీ చేయాలన్నారు. రైతుల జోలికి వెళ్లొద్దని బ్యాంకులకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు.

**కాంగ్రెస్ పార్టీ హామీలు నీటి మూటలని తేలిపోయింది**

కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మరని, ఆరు గ్యారంటీల పేరుతో అన్ని వర్గాలను మోసం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తామనే హామీని మరిచిపోయారు. మళ్లీ ఇప్పుడు మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామని తెలంగాణ వేదికగా మరో మోసానికి తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలని తేలిపోయిందన్నారు. పార్టీ ఫిరాయింపు దారులను పక్కన పెట్టుకుని కాంగ్రెస్ నీతులు చెబుతుందని విమర్శించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై వేటు వేయాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని ఆగం చేశారని ఆరోపించారు. పదేండ్లు కష్టపడి కేసీఆర్ వ్యవసాయాన్ని నిలబెడితే మూడు నెలల్లోనే వ్యవసాయాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వస్తున్నారని ప్రాజెక్టులకు నీళ్ల వదిలారు.

దెబ్బకు లాగులు తడిసినయి..

కేసీఆర్ వస్తుంటే కాంగ్రెస్ నాయకులు లాగులు తడిసినయని ఎద్దేవా చేశారు. ఇన్ని రోజులు నీళ్ల లేవు అన్నారు. అప్పుడు లేని నీళ్ల ఇప్పుడు ఎలా వచ్చాయని? ప్రశ్నించారు. నీళ్ల ముందే వదిలి ఉంటే పంట లను రైతులు కాపాడుకునే వారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్‌లో ఇంతకంటే తక్కువ నీళ్ల ఉన్నప్పుడు కూడా సాగుకు నీళ్ల ఇచ్చామని గుర్తు ఆయన చేశారు. రైతుబంధు అడ్డుకోబోమని, రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేసీఆర్ చెప్పారు. రైతుబంధును ఇవ్వకుండా ఎవరు అడ్డుకోరు. వెంటనే అందరికి రైతుబంధు అందించాలన్నారు. వంద రోజుల నుంచి ఇక్కడ వసూలు చేసి ఢిల్లీకి కప్పం కడుతున్నారని విమర్శించారు. కుర్చీని కాపాడుకునేందకు కాంగ్రెస్ మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. నిన్నటి తుక్కుగూడ కాంగ్రెస్ మీటింగ్‌లో రైతుల ప్రస్తావనే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో మార్పు కొత్తగా ఉంటుందని ప్రజలు భ్రమపడ్డారు. 2014 ముందటి పరిస్థితి వస్తుందని ఊహించలేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## అసమర్థ పాలనలో దిక్కుతోచని నేతన్నకు చేసేందుకు పనిలేదు.. తినేందుకు తిండి లేదు: కేటీఆర్



హైదరాబాద్: కపట కాంగ్రెస్ పాలనలో కడుపునింపే అన్నదాత ఆగమైందని, చేనేత కార్మికుడు చితికిపోతున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ వైఫల్యం, పాలకుడి నిర్వాకంతో ప్రతి నేతన్న నడిరోడ్డు మీద పడ్డడాని విమర్శించారు. నాడు తెలంగాణ అవకాశాల గని, చేనేత కార్మికుడికి చేతినిండా పని.. కానీ నేడు చేతకాని కాంగ్రెస్ పాలన కార్మికుల పాలిట శనిగా మారిందని చెప్పారు. బతుకమ్మ చీరల ఆర్డర్లకు అడ్రస్ లేదని, ప్రభుత్వ పెండింగ్ బిల్లులకు మోక్షం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసమర్థ పాలనలో దిక్కుతోచని నేతన్నకు చేసేందుకు పనిలేదని, తినేందుకు తిండి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తెచ్చిన సబ్సిడీ పథకాన్ని అధికారంలోకి రాగానే సమాధి చేశారని, చేనేత మిత్ర పథకానికి నిలువునా పాతరేశారని

## పువ్వుల కోసం వెళ్తే ప్రాణాలే పోయాయి.. నిజామాబాద్ జిల్లాలో విషాదం



**నిజామాబాద్ :** జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పువ్వుల కోసం చెరువులో దిగి ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లా సాలూర మండలం కుమ్మన్‌పల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు సాలూర గ్రామానికి చెందిన ఇద్దరు యవకులు, గాజు మనోజ్, గోరంట్ల మనోజ్ పువ్వుల కోసం కుమ్మన్‌పల్లి చెరువులోకి దిగారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. గమనించిన స్థానికులు మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను బోధన్ ఏరియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒకే రోజు ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇల్లెందులో అక్రమంగా తరలిస్తున్న నారవేప కలప పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం :** లక్షన్నర విలువైన నారవేప కలపను అటవీ శాఖ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు అటవీ ప్రాంతంలోని రోల్లపాడు వద్ద నారవేప కలపను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది దుండగులు అడవిలోని చెట్లు కొట్టి ట్రాక్టర్‌పై ఇల్లందులోని టింబర్ డిపోకు అక్రమంగా తరలిస్తుండగా చాకచక్యంగా పట్టుకున్నారు. కలప విలువు సుమారు 1.50 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

## వంటగదికి ఎలాంటి రంగు వేయించాలి?



వాస్తు ప్రకారం ప్రతి ఒక ఇంటికి వంటగది అనేది చాలా ముఖ్యము.. ఈ వంట గదని అన్నపూర్ణ దేవిగా భావిస్తూ ఉంటారు.. వంటగదికి సంబంధించిన అనేక నియమాలు వాస్తు శాస్త్రంలో తెలియజేయబడతాయి.. ఒకవేళ మీ వంట గదిలో వాస్తు నియమాలను జాగ్రత్తగా చూసుకున్నట్లు అయితే.. ఆ ఇంటిల్లిపాదికి ఆహార విషయంలో ధనలక్ష్మి కటాక్షం విషయంలో ఎలాంటి కొరత ఉండదు. అయితే మనం కొన్ని పాటించాల్సిన వాస్తు టిప్స్ గురించి ఒకసారి చూద్దాం.. ముఖ్యంగా ఆహారం వండడానికి ముందు తప్పనిసరిగా స్నానం చేసిన తర్వాత మనం దేవుడిని ప్రార్థించి వంట ప్రారంభించడం మంచిది.. వంటగది లో అన్నపూర్ణమ్మ దేవి ఫోటో కూడా ఉండడం వల్ల మరింత మంచిది. ఇలా చేయడం వల్ల ఆ ఇంటికి డబ్బు సమస్య, ధాన్యం కొరత అసలు ఉండదట. రాత్రి పూట వంట గదిలలో ఖాళీ పాత్రలను అసలు ఉంచకూడదు.. దీనివల్ల అన్నపూర్ణ దేవికి కోపం వస్తుందట. కనీసం ఒక ముద్ద ఆహారమైన సరే వంట పాత్రలలో ఉంచేలా చాలా జాగ్రత్తగా తీసుకోవాలి. వంట గదిలో నీటిని, అగ్ని ఒకదానికొకటి దగ్గరగా అసలు ఉంచకూడదు.. వాస్తు శాస్త్రం ప్రకారం వీటిని ఆపోజిట్ డైరెక్షన్లో ఉంచాలట. వంట చేసేటువంటి వంట గదిలో గ్యాస్ కచ్చితంగా ఆగ్నేయ దిశలో ఉంచేలా చూసుకోవాలి.. ముఖ్యంగా మనం ఆహారం తినేటప్పుడు ముఖం ఈశాన్య దిశంలో ఉండేలా చూసుకోవాలట.. వంట గదిని బెడ్ రూమ్ కి దగ్గరగా టాయిలెట్లకు దగ్గరగా అసలు ఉంచకూడదు. వంటగది తలుపు కచ్చితంగా తూర్పు ఉత్తరం లేదా పడమర వైపుగా ఉంచేలా చూసుకోవాలి.వంటగదికి రంగు వేసేటప్పుడు ఆకుపచ్చ రంగు మంచి రంగుగా పరిగణించబడిందట.. ఎందుకంటే ఆకలిని ఈ రంగు ప్రేరేపిస్తుందట. వంట గదిలో స్టవ్వుకు, సింకుకు మధ్య కాస్త ఖాళీ వ్యత్యాసాన్ని ఉంచేలా చూసుకోవాలి.. ఇలాంటి వాస్తు టిప్స్ వంట గదికి ఉండేలా చూసుకోవాలి.

# ప్లాస్టిక్ దువ్వెన



జుట్టుకు క్రమం తప్పకుండా నూనె రాసుకుంటూ ఉండటం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే షాంపూ చేసిన తర్వాత కూడా కండీషనర్ ఉపయోగించాలి. కానీ దువ్వెన ఉపయోగించే విషయంలో చాలా మంది తెలిసో తెలియకో కొన్ని తప్పులు చేస్తుంటారు. జుట్టు సంరక్షణలో షాంపూ-కండీషనర్ ఎంత ముఖ్యమో దువ్వడం కూడా అంతే ముఖ్యం. కానీ దువ్వెన వాడే విషయంలో మనకు అంతగా అవగాహన ఉండదు.చాలా మంది జుట్టు దువ్వడానికి ప్లాస్టిక్ దువ్వెనలు ఉపయోగిస్తుంటారు. అలాగే దువ్వెన మురికిగా ఉంటే, దానిని క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలి. కానీ సమయం లేకపోవడం వల్ల హడావిడిగా అదే దువ్వెనతో దువ్వుతూ ఉంటారు.ప్లాస్టిక్ దువ్వెనతో జుట్టును దువ్వడం వల్ల ఎక్కువ జుట్టు రాలుతుంది. అంతేకాకుండా ప్లాస్టిక్ దువ్వెనను ఉపయోగించడం వల్ల తలకు సరైన రక్త ప్రసరణ జరగదు. దీనివల్ల జుట్టు సమస్య మరింత పెరుగుతుంది. కాబట్టి జుట్టు సంరక్షణ కోసం చెక్క దువ్వెనను ఎంచుకోవడం మంచిది.చెక్క దువ్వెనను ఉపయోగించడం వల్ల తలకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని కారణంగా, ఆక్సిజన్ తగినంత మొత్తంలో జుట్టు మూలాలకు చేరుతుంది. ఇది జుట్టు మూలాలను బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. సాధారణంగా స్కాల్ప్ నుంచి సెబమ్ ఉత్పత్తి అవుతుంది. ఆ సెబమ్ మిగిలిన వెంట్రుకలకు చేరకపోతే, అది తలపై పేరుకుపోయి, తలలో జిడ్డుగా మారుతుంది. తల చర్మం జిడ్డుగా మారినప్పుడు చెక్క దువ్వెనను ఉపయోగించడం వల్ల ఈ సెబమ్ స్కాల్ప్‌తో పాటు మిగిలిన జుట్టుకు వ్యాపిస్తుంది. చుండ్రు, తలపై మృతకణాలు పేరుకుపోవడం అనే సమస్యలు ప్లాస్టిక్ దువ్వెన వల్ల పెరుగుతాయి. కానీ చెక్క దువ్వెనను ఉపయోగించడం వల్ల చుండ్రు సమస్యను సులభంగా నివారించవచ్చు. ప్లాస్టిక్ దువ్వెనతో జుట్టును విడదీయడం కష్టం. కానీ చెక్క దువ్వెనతో జుట్టును దువ్వడం సులువుగా ఉంటుంది. అలాగే చెక్క దువ్వెనలతో జుట్టు చిక్కుతీయడం కూడా చాలా సులభం.

# ఇవి కూడా డిప్రెషన్ లక్షణాలే..



ఒకప్పుడు అనారోగ్య సమస్య అంటే కేవలం శారీరక సమస్యలుగానే భావించే వాళ్లు. కానీ ఇప్పుడిప్పుడే మానసిక సమస్యను కూడా ఒక అనారోగ్య సమస్యగా భావించే రోజులు వచ్చాయి. ఈ వ్యాధికి సంబంధించి అందరిలోనూ అవగాహన పెరుగుతోంది. మానసిక సమస్యలకు కూడా వైద్యం ఉంటుందని తెలుసుకుంటున్నారు. అయితే చికిత్సకు ముందు అసలు మనం మానసిక సమస్యలతో బాధపడుతున్నామన్న విషయం ఎలా తెలుసుకోవాలన్నదే ప్రశ్న. కొన్ని రకాల లక్షణాల ఆధారంగా మానసిక సమస్యను అంచనా వేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.ఒక అధ్యయనం ప్రకారం శరీర ఉష్ణోగ్రత పెరగడం కూడా డిప్రెషన్ తాలుకూ లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. ఇదేదో అషామాషీగా చెబుతోన్న విషయం తెలిసిందే. ఈ అధ్యయనంలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా 20,000 మంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా మనుషుల శరీర ఉష్ణోగ్రతను పరిగణలోకి తీసుకున్నారు. 2020లో ప్రారంభమైన ఈ అధ్యాయనం సుమారు 7 నెలల పాటు కొనసాగింది. ఇందులో తేలిన విషయం ఆధారంగా డిప్రెషన్ ఉన్న వారిలో ఇతరుల కంటే ఎక్కువ శరీర ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపారు.డిప్రెషన్ బారిన పడిన వారిలో గుండె దడ పెరగడం, రక్తప్రసరణ వేగంగా జరగడం కారణంగా శరీరంలో సాధారణం కంటే వేడిగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక డిప్రెషన్ బారిన పడిన వారు నిత్యం విచారంగా, నిస్సహాయంగా ఉంటారు. చిరాకు, రోజువారీ కార్యకలాపాలపై ఆసక్తి కోల్పోవడం, ఏ పనిపై ఏకాగ్రత ఉండకపోవడం వంటివి కూడా డిప్రెషన్ తాలుకూ లక్షణాలుగా నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా ఇలాంటి లక్షణాలతో బాధపడుతుంటే వైద్యుడిని సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు కూడా ట్యాబ్లెట్స్ అందుబాటులో ఉంటాయి. అయితే చాలా మంది మానసిక ఆరోగ్యంపై పెద్దగా అవగాహన లేకపోవడంతో లైట్ తీసుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. దీనిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

# ఇంట్లో వెండి ఏనుగు విగ్రహాలు పెట్టొచ్చా?



మామూలుగా వాస్తు ప్రకారం గా మనం ఇంట్లో ఎన్నో రకాల విగ్రహాలు పెట్టుకుంటూ ఉంటాం. అందులో చాలామంది తెలిసి తెలియక కొన్ని రకాల విగ్రహాలు పెట్టుకుంటూ ఉంటారు. వాటి వల్ల పాజిటివ్ ఎనర్జీతో పోల్చుకుంటే నెగటివ్ ఎనర్జీ ఎక్కువగా ఉంటుంది. అందుకే వాస్తు శాస్త్ర నిపుణులు తెలిసి తెలియకుండా ఇంట్లో కొన్ని రకాల విగ్రహాలను వస్తువులను పెట్టుకోకూడదని చెబుతూ ఉంటారు. అలాగే కొన్ని రకాల విగ్రహాలను పెట్టుకోవాలని చెబుతూ ఉంటారు. అటువంటి వాటిలో వెండి ఏనుగు విగ్రహాలు కూడా ఒకటి. మరి ఇంట్లో వెండి ఏనుగు గ్రహాలు పెట్టుకుంటే ఏం జరుగుతుందో ఇలాంటి ఫలితాలు లభిస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..ఏనుగు విగ్రహాలకు వాస్తు శాస్త్రంలో చాలా ప్రాధాన్యత ఇచ్చారు. ఏనుగు బొమ్మలను ఇంట్లో పెట్టుకోవడం వల్ల పలు వాస్తు దోషాలకు చెక్ పెట్టవచ్చు. వినాయకుడు ఏనుగుతో సంబంధం కలిగి ఉంటాడు. ఏనుగు చాలా తెలివైన జీవి. దీర్ఘాయువు కూడా ఎక్కువ. సహనంగా కనిపిస్తూనే అవసరం అయినప్పుడు దాని గంభీరాన్ని కూడా ప్రదర్శిస్తూ ఉంటుంది. ఇంట్లో వెండి ఏనుగు పెట్టుకుంటే లక్ష్మీ దేవి అనుగ్రహం కూడా కలుగుతుందట. ఇంటి ఉత్తర దిశలో ఒక జత వెండి ఏనుగులను ఉంచితే.. పాజిటివ్ ఎనర్జీ కలగడంతో పాటు ఆర్థికంగా కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. అంతే కాదు వృత్తి, వ్యాపారాల్లో కూడా పురోగతి లభిస్తుంది. అలాగే పిల్లలు చదువుకునే గదిలో వెండి ఏనుగు విగ్రహాన్ని ఉంచితే పిల్లలకు చదువు పట్ల ఏకాగ్రత, ఆసక్తి పెరుగుతుందని, విజయం కూడా లభిస్తుందని వాస్తు శాస్త్రం చెబుతుంది. ఇంట్లో వెండి లేదా ఇత్తడి ఏనుగులను ఉంచడం చాలా మంచిది. బెడ్ రూమ్‌లో ఏనుగు విగ్రహాలను ఉంచితే.. భార్య భర్తల మధ్య మంచి సంబంధం ఏర్పడుతుంది. దంపతులు దాంపత్యం కూడా దృఢంగా మారుతుంది అని నమ్మకం. అయితే ఏనుగు విగ్రహాన్ని ఉంచిన దిశ ప్రకారం.. ఇంటిపై పడే ప్రభావం మారుతుంది.

## టెర్రస్‌పై అరటి చెట్టు పెంచుతున్నారా?



ఈ మధ్యకాలంలో చాలా మందికి గార్డెనింగ్ పై ఇంట్రెస్ట్ పెరగడంతో కొంతమంది ఇంటి ముందు సరైన ప్లేస్ లేకపోవడంతో ఇంటి టెర్రస్ పైనే ఎన్నో రకాల మొక్కలను పెంచుతున్నారు. అటువంటి వాటిలో అరటి మొక్క కూడా ఒకటి. పెద్దపెద్ద కంటైనర్లు లేదంటే డ్రమ్ములు తీసుకుని వచ్చి వాటిలో ఈ అరటి మొక్కలను పెంచుతున్నారు. అయితే అరటి మొక్కలను ఇంట్లో పెంచడం మంచిదే అయినప్పటికీ వాటిని పెంచేటప్పుడు కొన్ని రకాల విషయాలు తప్పకుండా గుర్తుంచుకోవాలట. మరి అరటి మొక్కలు పెంచినప్పుడు ఎలాంటి విషయాలు గుర్తుంచుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఇంట్లో అరటి చెట్టును నాటడం ద్వారా బృహస్పతి జాతకంలో బలపడతాడు. ఇంటి ముందు భాగంలో అరటి చెట్టును ఎప్పుడూ పెంచకూడదు. ఇది జీవితంలో సమస్యలను కలిగిస్తుంది. అయితే ఇంటి వెనుక భాగంలో అరటి మొక్కను పెంచుకోవచ్చు. ప్రతి గురువారం అరటి చెట్టుకు పూజ చేయాలి. దాని వల్ల బృహస్పతి , విష్ణువు అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుంది. ఇకపోతే అరటి మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల విషయానికి వస్తే.. తులసి లేదా అరటి మొక్కను సాధారణంగా ఇళ్లలో నాటుతారు. సనాతన ధర్మంలో మత విశ్వాసాల ప్రకారం ఇంట్లో అరటి మొక్కను నాటడం వలన గురుగ్రహానికి సంబంధించిన సమస్యలు తొలగిపోతాయి. వైవాహిక జీవితంలో సంతోషం ఉంటుంది. ఇంట్లో ఎలాంటి సంక్షోభం వచ్చినా దూరం అవుతుంది. అలాగే ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. రుణాల తీరి ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇకపోతే పైకప్పుపై అరటి చెట్టును నాటడం వల్ల కలిగే నష్టాల విషయానికి వస్తే..వాస్తు శాస్త్రం ప్రకారం అయితే ప్రస్తుతం టెర్రస్ గార్డెన్ అధికంగా ఉంది. అయితే అన్ని మొక్కలను పెంచినట్లు ఇంటి పైకప్పుపై అరటి చెట్టును నాటితే.. అది మీ జీవితంలో సంతోషం కంటే సమస్యలను తెస్తుంది. ఇంటి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చు. కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడవచ్చు. గ్రహాల స్థితి మారుతుంది.. చెడు ప్రభావం పడే అవకాశం ఉంది.ఆకస్మిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంది. అరటి చెట్టు ఎక్కడ పెంచాలంటే.. హిందూ మతంలో దేవతలు చెట్లు, మొక్కల్లో నివసిస్తారు. అందువల్ల మీరు ఇంట్లో అరటి చెట్టును పెంచుకోవాలను కుంటే దానిని సరైన దిశలో నాటడం మంచిది. ఇంట్లో అరటి చెట్టును నాటడం ద్వారా బృహస్పతి జాతకంలో బలపడతాడు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## యూపీ బాలికకు ఉద్యోగం ఆఫర్ చేసిన ఆనంద్ మహీంద్రా..



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆనంద్ మహీంద్రా తన అధికార ఎక్స్ ఖాతాలో మరో పోస్ట్ పెట్టారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బస్తి జిల్లాకు చెందిన ఓ 13 ఏళ్ల బాలికకు ఆయన ఉద్యోగం ఆఫర్ చేశారు. సాంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించి.. ఇటీవల కోతుల దాడి నుంచి ఏడాది వయస్సున్న తన మేనకోడలును కాపాడుకున్న బాలికపై ప్రశంసలు కురిపించారు. ఆమె పెరిగి పెద్దదైన తర్వాత తాను ఉద్యోగం ఇస్తానని పేర్కొన్నారు. మనం సాంకేతికలో నిష్ణాతులుగా మారుతున్నామా.. లేదంటే దానికి బానిసలుగా మారుతున్నామా..? అనే సమాధానం లేని ప్రశ్న వినిపిస్తున్న వేళ ఆ బాలిక సాంకేతికతను సరిగ్గా వినియోగించి చూపించిందని ఆనంద్ మహీంద్రా కొనియాడారు. ఆమె సమయ స్ఫూర్తి ఆసాధారణమని పేర్కొన్నారు. ఆమె చదువు పూర్తయిన తర్వాత కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేయాలనుకుంటే.. మా కంపెనీలో చేరేలా ఆమెను మేం ఒప్పిస్తామని తెలిపారు. ఈ పోస్టు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బస్తి జిల్లాలోని ఓ గ్రామంలో ఇంట్లోకి జొరబడిన కోతుల మూకను తరిమేందుకు పదమూడేళ్ల బాలిక మంచి ఎత్తుగడ వేసింది. దాంతో కోతులు తోక ముడిచుకుని పారిపోయాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆ ఊళ్లో పంకజ్ ఓఝా అనే పెద్దాయన ఇంటికి ఇటీవల బంధువులు వచ్చారు. తర్వాత వాళ్లు బయలుదేరడంతో వారిని సాగనంపేందుకు పంకజ్ కుటుంబసభ్యులు కూడా కిందకు వెళ్లారు. ఇంట్లో నికిత అనే 13 ఏండ్ల బాలిక, 15 నెలల వయస్సున్న ఆమె మేనకోడలు మాత్రమే ఉన్నారు. పంకజ్ కుటుంబసభ్యులు కిందకు వెళ్లేటప్పుడు గేటు వేయకపోవడంతో ఒక కోతుల గుంపు ఇంట్లోకి ప్రవేశించింది. అప్పుడు నికిత తన మేనకోడలితో ఆడుకుంటోంది. కోతులను చూడగానే ఆమెకు నోట మాటరాలేదు. అయితే కొన్ని క్షణాల్లోనే తేరుకుని సమయస్ఫూర్తిని ఉపయోగించింది. తమ ఇంట్లో ఉన్న అమెజాన్ వాయిస్ సర్వీస్ పరికరం 'అలెక్సా'కు కుక్కలా మొరగమని ఆదేశాలు ఇచ్చింది. వెంటనే అది కుక్కలా శబ్దం చేసింది. దాంతో కుక్క ఉందనే కోతులు పారిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఆనంద్ మహీంద్రా బాలికకు జాబ్ ఆఫర్ చేశారు.

# 12 కోట్లు చెల్లించాలంటూ ఫిన్‌ఫ్లూయెన్సర్‌కు సెబీ షాక్

**'1000శాతం రిటర్నులు పక్కా' అంటూ ప్రచారం..**






**న్యూఢిల్లీ:** ప్రముఖ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ (ఫిన్‌ఫ్లూయెన్సర్) రవీంద్ర బాలుకు సెబీ భారీ షాకిచ్చింది. స్టాక్ మార్కెట్ పేరుతో అక్రమంగా సంపాదించిన మొత్తం రూ.12 కోట్లను తిరిగి చెల్లించాలని ఆదేశించింది ఇటీవల కాలంలో స్టాక్ మార్కెట్‌లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఆ ప్రచారాన్ని నమ్మి పలువురు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి భారీగా నష్టపోతున్నారు. ఇదే అంశంపై మార్కెట్ నియంత్రణ మండలి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ తరుణంలో మార్కెట్ రెగ్యులేటర్ నిబంధనల్ని అతిక్రమించిన సంస్థలు, వ్యక్తులపై సెబీ కొరడా ఝుళిపిస్తోంది. ఈ నేపథ్యంలో రవీంద్ర భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రవీంద్ర బాలుకు సెబీ నోటీసులు అందించింది. రవీంద్రబాలు,తన భార్య శుభాంగి భారతితో కలిసి 2016 నుంచి భారతి షేర్ మార్కెట్ పేరుతో వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నారు. అందులో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు, మార్కెట్‌లో ఎలా పెట్టుబడులు పెట్టాలో తెలిపేలా మదుపర్లకు క్లాసులు ఇస్తున్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాదు ఈ వెబ్‌సైట్ ద్వారా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి 25 శాతం నుంచి 1000 శాతం వరకు లాభాలు గడించవచ్చనే ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంపై సమాచారం అందుకున్న సెబీ రవీంద్ర బాలుకు సంబంధించిన అన్నీ కంపెనీలకు నోటీసులు ఇచ్చింది. తదుపరి నోటీసు వచ్చే వరకు పెట్టుబడి సలహా సేవలు, ట్రేడింగ్ కార్యకలాపాలలో పాల్గొనొద్దంటూ సెబీ వారిని నిషేధించింది. దీంతో పాటు నేషనల్ బ్యాంక్‌లో ప్రత్యేక ఎస్క్రో ఖాతాలో రూ.12 కోట్లను డిపాజిట్ చేయాలని సూచించింది.కాగా, రెగ్యులేటరీ బాడీ నుండి స్పష్టమైన అనుమతి లేకుండా వాటిని విడుదల చేయడం సాధ్యం కాదని నిర్ధారిస్తూ, ఈ ఎస్క్రో ఖాతాలో నిధుల్ని సెబీ సంరక్షణలో ఉంటాయి.

## దిగిపోనున్న బోయింగ్ సీఈవోకి రూ.366 కోట్లు!

బోయింగ్ సీఈవో డేవిడ్ కాల్హౌన్ భారీ మొత్తంలో రిటైర్మెంట్ చెల్లింపులు పొందనున్నారు. ఈ ఏడాది చివరి నాటికి పదవి నుంచి వైదొలగనున్న ఆయన రిటైర్మెంట్ చెల్లింపుల కింద 44 మిలియన్ డాలర్లు (సుమారు రూ.366 కోట్లు) అందుకునే అవకాశం ఉందని రాయిటర్స్ నివేదించింది. డేవిడ్ కాల్హౌన్ 2023 సంవత్సరానికి 33 మిలియన్ డాలర్ల (సుమారు రూ.274 కోట్లు) వేతన పరిహారాన్ని అందుకున్నారు. దాదాపుగా అదంతా స్టాక్ అవార్డ్స్‌లో ఉంది. అయితే జనవరిలో గాల్లో ఉన్న బోయింగ్ విమానం డోర్ ప్యానెల్ ఊడిపడిన ఘటన తర్వాత బోయింగ్ షేర్ ధర తగ్గిపోయింది. దీంతో ఈ సంవత్సరం ఆయన స్టాక్ చెల్లింపు దాదాపు నాలుగింట ఒక వంతు తగ్గుతుంది. ఈ ఘటన తర్వాత 2023 సంవత్సరానికి సీఈవో డేవిడ్ కాల్హౌన్ బోనస్‌ను (దాదాపు రూ.24 కోట్లు) తిరస్కరించినట్లు కంపెనీ తెలిపింది. ఘటనకు సంబంధించి బోయింగ్ దాని తయారీ నాణ్యత, భద్రతపై పలు విచారణలు ఎదుర్కొన్న నేపథ్యంలో ఈ సంవత్సరం చివరిలో తాను పదవి నుంచి వైదొలుగుతానని కాల్హౌన్ ఈ నెలలో ప్రకటించారు. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కాల్హౌన్ గత సంవత్సరం 1.4 మిలియన్ డాలర్ల జీతం, 30.2 మిలియన్ డాలర్ల విలువైన స్టాక్ అవార్డులను పొందినట్లు పేర్కొంది. ఇతర చెల్లింపులతో సహా కాల్హౌన్ 2023 పరిహారం మొత్తం 32.8 మిలియన్ డాలర్లు. కాగా 2022లో ఆయన 22.6 మిలియన్ డాలర్ల పరిహారం అందుకున్నారు.



# ఎట్టకేలకు ముంబయి మురిసింది... పోరాడి ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్

**మూడు ఓటముల తర్వాత ముంబయికి తొలి గెలుపు**

**ఢిల్లీ క్యాపిటల్స్ పై 29 పరుగుల తేడాతో విజయం**

**235 పరుగుల లక్ష్యఛేదనలో 205 పరుగులు చేసిన ఢిల్లీ**



ఐపీఎల్ లో హ్యాట్రిక్ ఓటములతో డీలాపడిన ముంబయి ఇండియన్స్ ఎట్టకేలకు గెలుపు తలుపు తట్టింది. వరుసగా మూడు పరాజయాల అనంతరం తొలి విజయం నమోదు చేసింది. ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్ తో హొరాహొరీగా జరిగిన మ్యాచ్ లో ముంబయి ఇండియన్స్ 29 పరుగుల తేడాతో నెగ్గింది. ముంబయి వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 234 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 49, ఇషాన్ కిషన్ 42, కెప్టెన్ హార్దిక్ పాండ్యా 39, టిమ్ డేవిడ్ 45 (నాటౌట్), రొమారియా షెపర్డ్ 39 (నాటౌట్) పరుగులు చేశారు. అనంతరం, 235 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడి ఓడింది. ఆ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 205 పరుగులు చేసి పరాజయం చవిచూసింది. ట్రిస్టాన్ స్టబ్స్ స్వైర విహారం చేసినా, ఇతర బ్యాట్స్ మెన్ నుంచి సహకారం లభించలేదు. స్టబ్స్ 25 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సులతో 71 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. అంతకుముందు, ఢిల్లీ క్యాపిటల్స్ ఛేజింగ్ లో 22 పరుగులకే ఓపెనర్ డేవిడ్ వార్నర్ (10) వికెట్ కోల్పోయింది. అయితే మరో ఓపెనర్ పృథ్వీ షా ధాటిగా ఆడడంతో స్కోరుబోర్డు ముందుకు ఉరికింది. పృథ్వీ షా 40 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 66 పరుగులు చేశాడు. అభిషేక్ పోరెల్ 41 పరుగులు చేశాడు. అయితే కెప్టెన్ రిషబ్ పంత్ (1), అక్షర్ పటేల్ (8), లలిత్ యాదవ్ (3) విఫలం కావడం ఢిల్లీ అవకాశాలను ప్రభావితం చేసింది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో గెరాల్డ్ కోట్జీ 4, బుమ్రా 2, షెపర్డ్ 1 వికెట్ తీశారు.

## రొమారియో షెపర్డ్ అరుదైన రికార్డు.. ఐపీఎల్ చరిత్రలోనే

ఐపీఎల్-2024లో భాగంగా వాంఖడే వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఆటగాడు రొమారియో షెపర్డ్ మెరుపులు మెరిపించాడు. ఈ ఏడాది సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న షెపర్డ్ ఢిల్లీ బౌలర్లను ఊచకోత కోశాడు. ముఖ్యంగా ఢిల్లీ పేసర్ అన్రిచ్ నోర్జేకు అయితే షెపర్డ్ చుక్కలు చూపించాడు. ముంబై ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ వేసిన నోర్జే బౌలింగ్‌లో 4 సిక్స్‌లు, రెండు ఫోర్లతో రొమారియా ఏకంగా 32 పరుగులు రాబట్టాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 10 బంతులు మాత్రమే ఎదుర్కొన్న రొమారియో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 39 పరుగులు చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన షెపర్డ్.. ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్‌తో ఆడిన ఆటగాడిగా షెపర్డ్ రికార్డులకెక్కాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో షెపర్డ్ 390.0 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్(373.3) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో కమ్మిన్స్ ఆల్‌టైమ్ రికార్డును రొమారియో బ్రేక్ చేశాడు.




# స్పోర్ట్స్

## కోహ్లి ఆ తప్పు చేయకపోయి ఉంటేనా..



"ఇలాంటి ప్రశ్నలకు జవాబు మీకు కూడా తెలుసు కదా? అయినా ప్రతిసారీ మమ్మల్నే ఎందుకు ఇలా కఠినమైన ప్రశ్నలు అడుగుతారు? మాతో బ్యాడ్ కామెంట్స్ చెప్పించాలనే కదా మీ ప్రయత్నం. 183 పరుగులు చాలా? విరాట్ కోహ్లి స్లోగా ఆడాడా? ఫాఫ్ డుప్లెసిస్ ఇన్నింగ్స్ నెమ్మదిగా సాగిందా? లేదంటే.. ఆర్సీబీ ఇంకా కనీసం 20 పరుగులు చేయాల్సిందా? ఇలాంటి ప్రశ్నలకు మీరు కూడా సమాధానం చెప్పవచ్చు" అంటూ టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తనకు ప్రశ్నలు సంధించిన స్పోర్ట్స్ ప్రజెంటర్‌ను సరదాగా ట్రోల్ చేశాడు. కావాలనే కఠినమైన ప్రశ్నలు వేసి తమను బ్యాడ్ చేసేందుకు చూస్తున్నారంటూ ఆటపట్టించాడు. కాగా సెహ్వాగ్ ప్రస్తుతం ఐపీఎల్-2024 కామెంటేటర్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాజస్తాన్ రాయల్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య శనివారం నాటి మ్యాచ్ సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు.

**ఒక్కడే లాక్కొచ్చాడు**

ఇక రాజస్తాన్ చేతిలో ఓటమిపాలైన ఆర్సీబీ ఇన్నింగ్స్ గురించి ప్రస్తావిస్తూ.. "అవును.. ఈరోజు కోహ్లి శతకం బాదాడు. ఆర్సీబీ తరఫున ప్రస్తుతం అతడు ఒక్కడు మాత్రమే ఫామ్‌లో ఉన్నాడు. మిగతా వాళ్లలో ఎవరూ కూడా పరుగులు చేయడం లేదు. నిజానికి కోహ్లి ఆఖరి వరకు క్రీజులో ఉండటం మంచిదైంది. మిగతా వాళ్ల నుంచి ఎటువంటి సహకారం లేకపోయినా ఒంటరిగా లాక్కొచ్చాడు.

**కానీ కోహ్లి చేసిన తప్పు అదే**

మాక్స్‌వెల్, గ్రీన్ అసలు ప్రభావం చూపలేదు. మహిపాల్ లామ్రోర్, దినేశ్ కార్తిక్ ఏమయ్యారో అర్థం కాలేదు. వాళ్లిద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఇద్దరిలో ఒక్కరు బ్యాటింగ్‌కు వచ్చినా బాగుండేది. ఇక కోహ్లి హాఫ్ సెంచరీ(39 బంతుల్లో 50) తర్వాత వేగం పెంచాల్సింది. అలా చేయకుండా కోహ్లి తప్పు చేశాడు. అతడి స్ట్రైక్‌రేటు పెరిగితే ఆర్సీబీ 200 పరుగులు మార్కు చేరుకునేది " అని వీరూ భాయ్ అభిప్రాయపడ్డాడు. కాగా జైపూర్‌లో రాజస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది. కోహ్లి అజేయ శతకం(113) వృథాగా పోగా.. ఆర్సీబీ ఈ సీజన్‌లో నాలుగో పరాజయాన్ని మూటగట్టుకుంది.

# ఏం కావాలయ్యా మీకూ?



అందాలు ఆరబోసే హీరోయిన్ల ఫొటోలకు ఆదరణ ఉండనిదెప్పుడు? ఓ సెలెబ్రిటీ పిక్ సోషల్ మీడియాలో ఇలా అప్‌లోడ్ అవ్వడంతోనే గంటల్లో మిలియన్ల వ్యూస్ వచ్చేస్తుంటాయి. ఫాలోవర్సూ, లవర్సూ మరీ ఇంతలా చూసేస్తుంటే ఫొటోగ్రాఫర్లు మాత్రం స్టిల్స్ కోసం ఎగబడకేం చేస్తారు? పాపం అలా లెన్స్ జూమ్ చేస్తూ కనిపించీ కనిపించనట్టుగా ఉన్న ఆ బాలీవుడ్ భామ అందాల్ని ఒడిసి పట్టేయాలని ప్రయత్నించిన ఫొటోగ్రాఫర్లకు మడతడిపోయింది. ఔను, బిగ్‌బాస్ (హిందీ) షో ఫేమ్ అయేషా ఖాన్ ఇటీవల స్టిల్ ఫొటోగ్రాఫర్లను తెగ తిట్టిపోసిందట. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లోని మోత.. లిరికల్ సాంగ్‌లో తన గ్లామర్‌తో అభిమానుల గుండెల్ని ఓ మోత మోగించిందీ సుందరి. ఈ సినిమా మేలో విడుదల కానుండగా, అయేషా ఖాన్ నటించిన మరో సినిమా 'ఓం భీమ్ బుష్' ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలతో తెలుగునాట పాపులర్ అయిన ఈ బ్యూటీ పబ్లిక్ ఈవెంట్లలో బిజీగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో ఫొటోగ్రాఫర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారంటూ వారిపై చిందులు వేసిందట. హద్దు మీరి సెలెబ్రిటీల ఫొటోలు తీస్తున్నారంటూ ఆరోపించింది. ఫొటోగ్రాఫర్ల అసభ్య ప్రవర్తన, అనుచిత కోణాల గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస పోస్టులతో చెలరేగిపోతున్నది. అమర్యాదగా ప్రశ్నిస్తారంటూ, అసౌకర్య క్షణాల్లో ఫొటోలు తీస్తారంటూ తప్పు పట్టింది. 'ఏమిటి ఈ యాంగిల్స్? ఎక్కడ జూమ్ చేస్తున్నారు? అనుమతి అక్కర్లేదా?!..' అంటూ ప్రశ్నించింది.



# వరలక్ష్మి ఎమోషనల్ థ్రిల్లర్..

హనుమాన్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'శబరి'. ఈ చిత్రాన్ని మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. ఈ సినిమాతో అనిల్ కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో రూపొందించిన ఈ చిత్రం మే 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ.. 'సరికొత్త కథాంశంతో తీసిన సినిమా 'శబరి'. కథ, కథనాలు ఇన్నోవేటివ్‌గా ఉంటాయి. ఇది స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్ చిత్రం. వరలక్ష్మి శరత్ కుమార్‌తో సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు ఆమె నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. ముఖ్యంగా ఆమె నటన సూపర్‌గా ఉంటుంది. సినిమా మాకు చాలా నచ్చింది. 'వరల్డ్ ఆఫ్ శబరి' పేరుతో విడుదల చేసిన వీడియోకి మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 3న పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్నాం. అన్ని భాషలు, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది' అని అన్నారు. కాగా.. ఈ చిత్రంలో గణేష్ వెంకట్రామన్, శశాంక్, మైమ్ గోపి, సునయన, రాజశ్రీ నాయర్, మధునందన్, రషిక బాలి, వైవా రాఘవ, ప్రభు, భద్రం, కృష్ణతేజ, బిందు పగిడిమర్రి, ఆశ్రిత వేముగంటి, హర్షిని కోడూరు, అర్చన అనంత్, ప్రమోదిని బేబీ నివేక్ష, బేబీ కృతిక ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాకు గోపీ సుందర్ సంగీతమందించారు.



# గెట్ రెడీ ఫ్యాన్స్

## 'పుష్ప 2' టీజర్ రిలీజ్ టైం ఫిక్స్

ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఇక ఈ సినిమాకు కొనసాగింపుగా పుష్ప.. ది రూల్ అనే చిత్రం వస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. రేపు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ అభిమానులకు బర్త్‌డే ట్రీట్ ఇవ్వనున్నారు మేకర్స్. ఇందులో భాగంగానే ఈ మూవీ టీజర్‌ను రేపు ఉదయం 11.07 గంటలకు సోషల్ మీడియా వేదికగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్‌డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మరోసారి ఫస్ట్ పార్టును మించిపోయేలా అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్.



# సిద్ధూ జొన్నలగడ్డ మేనియా..

## రూ.100 కోట్ల క్లబ్‌లో 'టిల్లు స్క్వేర్'

ఎ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం టిల్లు స్క్వేర్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఈ సినిమా మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ డే రోజే వరల్డ్ వైడ్‌గా రూ. 23.7 కోట్ల రాబట్టిన ఈ చిత్రం మూడు రోజుల్లో రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ సినిమా 10 రోజుల్లో రూ.101 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైనమెంట్స్ సోషల్ మీడియాలో రాసుకోచ్చింది. డీజే టిల్లుకు సీక్వెల్‌గా ఈ మూవీ రావడంతో ప్రేక్షకులు ఎగబడి ఈ సినిమాకు వెళుతున్నారు. ఇక రానున్న4 రోజులు ఉగాది, రంజాన్ పండుగలు ఉండడంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ కథనా యికగా నటించిన ఈ చిత్రంను మల్లిక్‌రామ్ దర్శ కత్వం వహించాడు. ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీ చరణ్ పాకాల, రామ్ మిరియాల సాంగ్స్?, తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. ప్రిన్స్, మురళీధర్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.

# 'ఓజీ', 'దేవర'లకు పోటీగా వస్తున్న రజినీకాంత్ 'వెట్టయాన్'



ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వెట్టయాన్' తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా రీసెంట్‌గా తెలుగు రాష్ట్రాల్లో షూటింగ్ జరుపుకున్న విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న 'వెట్టయాన్' టీమ్ తాజాగా హైదరాబాద్‌కు షెడ్యూల్ కూడా కంప్లీట్ చేసుకుంది. ఇక సినిమా విడుదల తేదీని ఎప్పుడు అనౌన్స్ చేస్తారా అని ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ అందించారు మేకర్స్. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. అయితే తేదీని మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇదిలావుంటే దసరా బరిలో ఇప్పటికే ఇద్దరూ టాలీవుడ్ అగ్ర హీరోలు లాక్ చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా సెప్టెంబర్ 27న విడుదల కానుండగా.. ఎన్టీఆర్ దేవర చిత్రం అక్టోబర్ 10న విడుదల కానుంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com